## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

RNI NO:APTEL16151

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 79 బుధవారం అక్టోబర్ 16, 2024 ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2


# నౌకాదళానికి రామబాణం

దేశ రక్షణలో మరో ముందడుగు వీఎల్‌ఎఫ్ స్టేషన్.. రియల్ టైం కమ్యూనికేషన్‌లో అత్యంత కీలకం

నౌకల మధ్య మెరుగైన సమన్వయానికి దోహదం.. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మాణం

పర్యావరణానికి హాని కలిగించకుండా స్టేషన్.. స్థానికులకు ఉద్యోగాలు.. పరిసరాల్లో ఆర్థికాభివృద్ధి

సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయాలను పక్కనబెట్టి.. దేశ హితం ముఖ్యమని చాటారు: రాజ్‌నాథ్‌సింగ్



హైదరాబాద్, అక్టోబరు 15 : దేశ రక్షణ దళాలకు అత్యంత అధునాతన ఆయుధాలు సమకూర్చడం ఎంత కీలకమో.. అధునాతన కమ్యూనికేషన్ వ్యవస్థ కూడా అంతే కీలకమని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. యుద్ధ సమయంలో గెలుపోటములను రియల్ టైం కమ్యూనికేషన్ నిర్ణయిస్తుందని, ప్రస్తుతం ప్రపంచ యుద్ధ పరిణామాలను గమనిస్తే ఈ విషయం స్పష్టమవుతుందని పేర్కొన్నారు. ఈ దిశగా తెలంగాణలో ఏర్పాటు కాబోతున్న వీఎల్‌ఎఫ్ నేవీ రేడార్ కేంద్రం దేశ రక్షణలో అత్యంత కీలకంగా మారనుందన్నారు. ముఖ్యంగా నౌకాదళాలకు ఈ స్టేషన్ రామబాణం కానుందన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా దామగుండంలో కేంద్ర నౌకాదళం ఏర్పాటుచేయనున్న 'వెరీ లో ఫ్రీక్వెన్సీ స్టేషన్'కు రాజ్‌నాథ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేడార్ స్టేషన్ నిర్మాణ ప్రణాళిక కాగితాల నుంచి కా ర్యాచరణకు చేరుకునేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఎంతో సహకరించారంటూ అభినందించారు. "దేశ ప్రయోజనాలకు సంబంధించి ఎంతో ప్రాముఖ్యం కలిగిన వీఎల్‌ఎఫ్ స్టేషన్‌కు మాజీ రాష్ట్రపతి, ప్రముఖ మిసైల్ శాస్త్రవేత్త అబ్దుల్ కలాం జయంతి రోజు శంకుస్థాపన చేయడం ఎంతో సంతోషంగా ఉంది. దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ప్రవర్తించడం రాజకీయం కాదని తన ప్రసంగంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పడం అద్భుతమైన విషయం. రాజకీయమంటే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం కాదు.. దేశాన్ని ఏర్పాటు చేయడమన్న ఉద్దేశంతో ఆయన ఈ ప్రాజెక్టుకు పూర్తి సహాయ సహకారాలు అందించారు. ఇందుకు రేవంత్‌రెడ్డికి ప్రత్యేక అభినందనలు" అని రాజ్‌నాథ్ అన్నారు.

**నౌకాదళాలకు అత్యంత కీలకం..**

"నౌకాదళాలకు రియల్ టైం కమ్యూనికేషన్‌లో ఈ స్టేషన్ అత్యంత కీలకం కానుంది. సముద్రంలో ఉండే భారతీయ నౌకాదళం నౌకల మధ్య మరింత మెరుగైన కమ్యూనికేషన్ వ్యవస్థ

(మిగతా 2వ పేజీలో)



## విద్యా విషయాల్లో నిపుణుల అభిప్రాయాలే కీలకం

వాటిని కోర్టులు విచక్షణాధికారం ద్వారా పునఃస్థాపించలేవు

నిపుణుల కమిటీ ఒకటికి రెండుసార్లు పరిశీలించాకే తుది కీ

అభ్యర్థులు నేరుగా జవాబిచ్చేలా ప్రశ్నలను కోరుకోకూడదు


గ్రూప్-1 ప్రిలిమ్స్ రద్దు చేయాలన్న పిటిషన్లు కొట్టేసిన హైకోర్టు

మెయిన్స్‌కు తొలగిన అడ్డంకులు..

21 నుంచి పరీక్షల నిర్వహణ

హైదరాబాద్, అక్టోబరు 15 : రాష్ట్రంలో గ్రూప్-1 పరీక్షల నిర్వహణకు అడ్డంకి తొలగింది. జూన్ 9న జరిగిన గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను రద్దు చేయాలంటూ దాఖలైన పలు పిటిషన్లను హైకోర్టు మంగళవారం కొట్టివేసింది. దీంతో మెయిన్స్‌కు అడ్డంకులు తొలగినట్లయింది. ఈ నెల 21 నుంచి పరీక్షలను టీజీపీఎస్సీ యథావిధిగా నిర్వహించనుంది. కాగా, విచారణ సందర్భంగా.. విద్యా సంబంధిత విషయాల్లో నిపుణుల అభిప్రాయాలే కీలకంగా ఉంటాయని, వాటిని కోర్టులు తమ విచక్షణాధికారం ద్వారా

(మిగతా 2వ పేజీలో)



18న ఎమ్మెల్యేలు, ఎంపీలతో

## బాబు భేటీ

ఇసుక దందా, లిక్కర్ సిండికేట్‌పై సీరియస్

పలువురు ఎమ్మెల్యేల తీరుపై విమర్శల వెల్లువ

కార్యకర్తల నుంచీ అధిష్ఠానానికి ఫిర్యాదులు

పార్టీకి, ప్రభుత్వానికీ అప్రతిష్ఠ తెస్తే సహించం

దందాల్లో కుటుంబసభ్యులున్నా ఊరుకోం..

తేల్చిచెప్పనున్నముఖ్యమంత్రి..

తీవ్ర ఆరోపణలున్న వారికి సెపరేట్‌గా క్లాసు

అమరావతి, అక్టోబరు 15 : మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యేలు, ఎంపీలతో ఈ నెల 18న ఆ పార్టీ అధినేత, సీఎం చంద్రబాబు భేటీ కానున్నారు. ఈ సమావేశానికి రావాల్సిందిగా ఎంపీలు, ఎమ్మెల్సీలకు మంగళవారం సమాచారం వెళ్లినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి. త్వ రలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మొదలు కానుంది. రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. వీటితోపాటు పలువురు ఎమ్మెల్యేల పనితీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీటన్నింటిపైనా అధినేత దృష్టి సారించనున్నట్టు

(మిగతా 2వ పేజీలో)



## గురుకులాల్లో నాణ్యమైన విద్యను అందించాలి

కార్యదర్శులు గురుకులాలను సందర్శించాలి

అద్దె భవనాల కిరాయి బిల్లులను చెల్లించండి

మెస్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలను పెంచండి

అధికారులతో సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి

ఐటీఐ, పాలిటెక్నిక్ చదివిన ప్రతి ఒక్కరికీ ఉద్యోగం...

## తమ విజన్ వెల్లడించిన నారా లోకేశ్

స్కిల్ డెవలప్ మెంట్ అధికారులతో మంత్రి లోకేశ్ సమీక్ష

ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు అంశంపై అధికారులకు దిశానిర్దేశం

స్కిల్ సెన్సస్ పైనా సమీక్ష.. మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యుయెలరీ పార్కు ఏర్పాటుపై చర్చ



రాష్ట్రంలోని ఐటీఐ, పాలిటెక్నిక్ కళాశాలల్లో విద్య పూర్తి చేసిన ప్రతి ఒక్కరికీ ఉద్యోగం లభించే విధంగా పాఠ్య ప్రణాళికను ప్రక్షాళన చేయాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో స్కిల్ డెవలప్ మెంట్ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... తమ హయాంలో ఐటీఐ, పాలిటెక్నిక్ చదివిన ప్రతి విద్యార్థికి ఉద్యోగం రావాలన్నది తమ లక్ష్యమని చెప్పారు. రాబోయే అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న ముఖ్యమంత్రి ఆలోచనా విధానానికి అనుగుణంగా స్కిల్ డెవలప్ మెంట్ విభాగం పనిచేయాలని అన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ విభాగం చేపట్టే కార్యక్రమాల్లో అంతిమంగా మెరుగైన ఫలితాలు రావాలని లోకేశ్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రాధాన్యాలకు అనుగుణంగా అనంతపురంలో ఆటోమోటివ్, కడప, కర్నూలులో రెన్యువబుల్ ఎనర్జీ, ప్రకాశం జిల్లాలో బయోఫ్యూయల్, గోదావరి జిల్లాల్లో ఆక్వా, పెట్రో కెమికల్స్, ఉత్తరాంధ్రలో ఐటీ, ఫార్మా, డిఫెన్స్ రంగాలపై ప్రభుత్వం ఫోకస్ చేస్తోందని వివరించారు. ఆయా ప్రాంతాల్లోని ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు సంబంధిత రంగాల్లో విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని అన్నారు. విదేశాల్లో బ్లూకాలర్ జాబ్స్ కు విపరీతమైన డిమాండ్ ఉందని, డిమాండ్ ఉన్న బ్లూకాలర్ జాబ్స్ ను గుర్తించి విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని నారా లోకేశ్ సూచించారు. ఒక్క జపాన్ లోనే

(మిగతా 2వ పేజీలో)



## నవంబరు 20న 'మహా' ఎన్నికలు!

288 స్థానాలకు ఒకే దశలో పోలింగ్

ఝార్ఖండ్‌కు 2 దశల్లో.. నవంబరు 13, 20 తేదీల్లో..


దేశవ్యాప్తంగా 48 అసెంబ్లీ, 2 లోక్‌సభ నియోజకవర్గాలకూ ఉప ఎన్నికలు

23న లెక్కింపు.. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన ఈసీ

న్యూఢిల్లీ, అక్టోబరు 15 : మహారాష్ట్ర, ఝార?ండ్ ఎన్నికల భేరీ మోగింది. హరియాణా ఎన్నికల పర్వం ముగిసి, వారం కూడా గడవకముందే కేంద్ర ఎన్నికల సంఘం మహారాష్ట్ర, ఝార?ండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. మహారాష్ట్రలో నవంబరు 20న ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ) రాజీవ్‌కుమార్ వెల్లడించారు. ఝార?ండ్‌లో రెండు దశల్లో

(మిగతా 2వ పేజీలో)

# విద్యా విషయాల్లో నిపుణుల అభిప్రాయాలే కీలకం



పునఃస్థాపించలేవని స్పష్టం చేసింది. జోక్యం చేసుకోవడానికి అవకాశం ఉండదని తేల్చి చెప్పింది. సప్లిమెంటరీ నోటిఫికేషన్ ఇచ్చి పరీక్ష నిర్వహించడం చెల్లదని.. ప్రిలిమ్స్‌లోని ఏడు ప్రశ్నలకు తుది 'కీ'లో సరైన జవాబులు ఇవ్వలేదని, వాటికి మార్కులు కలిపి మళ్లీ జాబితా ఇవ్వాలని, పలు ప్రశ్నలను తొలగించి మళ్లీ ఫలితాలు ప్రకటించేలా ఆదేశించాలని, గ్రూప్-1 ప్రిలిమ్స్‌ను రద్దు చేయాలని హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై జస్టిస్ పుల్ల కార్తీక్ ధర్మాసనం విచారణ చేపట్టింది. 1,721 మంది అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ ద్వారా 6,147 అభ్యంతరాలు వచ్చాయని, వీటిపై టీజీపీఎస్సీ సబ్జెక్టుల వారీగా ప్రఖ్యాత విద్యా సంస్థలకు చెందిన ప్రొఫెసర్లతో నిపుణుల కమిటీ వేసిందని హైకోర్టు తెలిపింది. "విషయ నిపుణుల అభిప్రాయాల ఆధారంగా 56, 59 సంఖ్య కలిగిన ప్రశ్నలను తొలగించి.. 115వ ప్రశ్నకు ఆప్షన్‌ను సవరించి ఫైనల్ కీని విడుదల చేసింది. పిటిషనర్లు సమర్పించిన అభ్యంతరాలను నిపుణుల కమిటీ ఒకటికి రెండుసార్లు పరిశీలించాకే ఫైనల్ కీ ఇచ్చారు. అభ్యర్థులు వారు నేరుగా సమాధానం ఇచ్చేలా ప్రశ్నలు రావాలని కోరుకోకూడదు. అర్హత కలిగిన, సమర్థులైన వ్యక్తులను ఎంపిక చేయడానికి పరీక్షలు నిర్వహిస్తారు. ప్రిలిమినరీ కేవలం అర్హత పరీక్ష మాత్రమే. అది అంతిమ ఎంపిక కాదు" అని హైకోర్టు వ్యాఖ్యానించింది. 'పూర్తిగా సాంకేతిక అంశాలను నిపుణులైన వ్యక్తులు, సంస్థలకు వదిలేయడమే ఉత్తమం. వచ్చిన అభ్యంతరాలన్నింటినీ నిపుణులు పరిశీలించిన తర్వాతే జూలై 7న ఫైనల్ కీ ఇచ్చారు. ప్రతివాదులు సమర్పించిన వివరాలు, సంబంధిత మెటీరియల్, సమాధానాలతో సంతృప్తి చెందాం. ఈ మేరకు పిటిషన్లను డిస్మిస్ చేస్తున్నాం' అని ధర్మాసనం పేర్కొంది. పలు సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పుల ద్వారా.. విద్యా సంబంధ విషయాల్లో నిపుణులు ఇచ్చే అభిప్రాయాల్లో కోర్టులు జోక్యం చేసుకోలేవని అర్థమవుతోందని పేర్కొంది. 'ప్రశ్నలను కోర్టులో విశ్లేషించడానికి అనుమతి అసలే ఉండదు. కేసులు పెండింగ్‌లో ఉండడం వల్లే చాలాకాలంగా నియామకాలు నిలిచిపోతున్నాయి. తాత్కాలికంగా నియమితులైనవారు తమను రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నారు. మరోవైపు తగినంతమంది అధికారులు, సిబ్బంది లేక పాలనకు తీవ్ర విఘాతం కలుగుతున్నది' అని హైకోర్టు వ్యాఖ్యానించింది.

**హైడ్రా జీవోతో మీకేంటి ఇబ్బంది? పిటిషనర్లకు ప్రశ్న**

హైడ్రాను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం జారీచేసిన జీవో 99తో మీకు వచ్చిన ఇబ్బంది ఏంటి? అంటూ పలువురు పిటిషనర్లను జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి ధర్మాసనం మంగళవారం ప్రశ్నించింది. ఏ అధికారంతో ఈ జీవోను సవాల్ చేస్తున్నారు? అని నిలదీసింది. హైడ్రా జీవోను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణ చేపట్టింది. హైడ్రా చట్టప్రకారం వ్యవహరించాలని, అన్ని పత్రాలు, టైటిల్స్ పరిశీలించాకే చర్యలు చేపట్టాలని హైకోర్టు సింగిల్ జడ్జి తీర్పు ఇచ్చారని, ఇంకా అభ్యంతరం ఏంటని అడిగింది. మీ భవనాలను కూల్చివేస్తే ప్రభుత్వం నుంచి పరిహారం కోరాలని, తమ ఉత్తర్వులు పాటించకపోతే కోర్టు ధిక్కరణ పిటిషన్లు వేసుకోవాలని సూచించింది. ఇన్ని మార్గాలు ఉండగా హైడ్రా జీవోను సవాల్ చేయాల్సిన అవసరం ఏంటి? అని ప్రశ్నించింది. ఈ పిటిషన్‌లో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలిచ్చింది. ఈ మేరకు విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

# నౌకాదళానికి రామబాణం

దీంతో సమకూరనుంది. దేశ రక్షణకు సంబంధించి ఇది ఎంతో కీలకం కానుంది. మనిషి, యంత్రం మధ్యలో సమన్వయం ప్రస్తుత తరంలో ఎంతో కీలకంగా కానుందని రక్షణ శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. మెరుగైన కమ్యూనికేషన్ వ్యవస్థ రక్షణ రంగంలో ఎంతో కీలకం. ఉన్నతస్థాయి ఆదేశాలను క్షేత్రస్థాయిలో పంపించడం, సత్వర నిర్ణయాలు అమలు చేయడం, క్షేత్రస్థాయి నుంచి ఫీడ్ బ్యాక్ సేకరణలో ఈ కేంద్రం ఎంతో ప్రాముఖ్యం కలిగి ఉండనుంది. గత వైఫల్యాలతో పాఠాలు నేర్చుకుని సురక్షిత భవిష్యత్తు కోసం దీనిని అభివృద్ధి చేస్తున్నాం. మన నౌకాదళం వద్ద పెద్దఎత్తున నౌకలున్నాయి. ఇండో పసిఫిక్ సముద్రం, బంగాళాఖాతంలో మన నౌకాదళం నౌకలు విస్తరించి ఉన్నాయి. దశాబ్దాలుగా ఫ్రాన్స్, ఆంగ్లేయులు సముద్రంపై ఆధిపత్యం చలాయిస్తూ వస్తున్నారు. నేడు మనం ఆ రంగంలో ఆధిపత్యం చలాయించాలంటే ఇలాంటి లో ఫ్రీక్వెన్సీ స్టేషన్ ఎంతో కీలకం. ఇది పూర్తి గా అత్యాధునిక టెక్నాలజీపై ఆధారపడి ఉంటుంది. భవిష్యత్తు అవసరాలకూ ఇది ఎంతో కీలకం కానుంది. వచ్చే ఎన్నో దశాబ్దాల వరకు మన నౌకాదళానికి ఈ కేంద్రం సురక్షితమైన కమ్యూనికేషన్ల వ్యవస్థను అందిస్తుంది. భారతీయ నౌకాదళాన్ని మరింత పటిష్ఠం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇలాంటి స్టేషన్ల నిర్మాణంతో మన దళాలను అత్యాధునిక, ఆత్మ నిర్భర్‌గా చేస్తున్నాం" అని రాజ్‌నాథ్ వివరించారు.

**పర్యావరణ సమస్యలుండవు..**

"పర్యావరణ సమస్యలంటూ ఈ కేంద్రం గురించి స్థానికుల్లో అనేక అపోహలు వ్యాప్తి చేశారు. మీ అందరికీ నేను మాటిస్తున్నా.. పర్యావరణ సమస్యలపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. ఎలాంటి పర్యావరణ సమస్యలు రాకుండా నిర్మాణం ఉంటుందని ఇప్పటికే నేవీ చీఫ్ అడ్మిరల్ పేర్కొన్నారు. నేను కూడా స్పష్టం చేస్తున్నా.. పర్యావరణానికి విఘాతం కలగకుండా స్టేషన్ నిర్మాణం ఉంటుంది. ఈ కేంద్రం నిర్మాణంలో అవసరమైతే స్థానికుల పునరావాసం గురించి కూడా ఏర్పాట్లు చేస్తాం. తమిళనాడు తిరునల్వేలిలోని ఐఎన్ఎస్ కట్టబొమ్మన్ వీఎల్ఎస్ ట్రాన్స్‌మిషన్ కేంద్రం గత 35 ఏళ్లుగా నౌకాదళాలకు సేవలందిస్తోంది. అక్కడ స్థానికంగా ఎలాంటి పర్యావరణ సమస్యలు రాలేదు. ఎవరైనా వెళ్లి చూడవచ్చు. ఈ కేంద్రం నిర్మాణంలో, పూర్తయ్యాక స్థానికులకు ఉద్యోగ అవకాశాలూ ఇస్తామని హామీ ఇస్తున్నా. ఇది కేవలం ఉపాధి అవకాశాల కోసమే కాదు.. పరిసర ప్రాంతాల అభివృద్ధికీ గ్రోత్ పోల్‌గా మారనుంది. శాంతికి సంబంధించిన అతిపెద్ద గ్యారంటీ మన నౌకాదళం. బంగాళాఖాతం, భారత సముద్ర జలాల్లో శాంతిని కొనసాగించడం మన ప్రాధాన్యం కావాలి. భారత్ చేస్తున్న ఈ ప్రయత్నంలో స్నేహపూర్వక దేశాలన్నీ కలిసి నడుస్తున్నాయి. మన పొరుగు దేశాలతోనూ స్నేహపూర్వకంగా ముందుకు వెళ్తున్నాం. దేశ రక్షణ విషయం వస్తే కులమతాలకు అతీతంగా అందరూ ఏకమవుతారని ఇక్కడి స్థానికులు చాటి చెప్పారు. ఇతర రాజకీయ పక్షాలు కూడా దేశ సురక్ష విషయంలో అంతా ఏకమై వచ్చారు" అని రాజ్‌నాథ్‌సింగ్ చెప్పారు.

**ఘనస్వాగతం**

బేగంపేట: దామగుండం ప్రాజెక్టు శంకుస్థాపనకు వచ్చిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాత్‌సింగ్‌కు మంగళవారం బేగంపేట విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. ఉదయం 11.35 గంటలకు బేగంపేటకు చేరుకున్న రాజ్‌నాథ్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ స్వాగతం పలికారు. శంకుస్థాపన పూర్తయిన అనంతరం 4.18 గంటలకు తిరిగి బేగంపేటకు చేరుకొని ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

# గురుకులాల్లో నాణ్యమైన విద్యను అందించాలి



హైదరాబాద్, అక్టోబరు 15 : ప్రభుత్వ గురుకుల విద్యాలయాల్లో నాణ్యమైన విద్యను అందించడానికి చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ గురుకుల విద్యా సంస్థల కార్యదర్శులతో మంగళవారం ఆయన సచివాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. విద్యాలయాల్లో బోధన తీరుపై నిపుణులతో పరిశీలన జరిపించాలని, అనంతరం ఉపాధ్యాయులకు అవసరమైన సూచనలు, సలహాలు ఇప్పించాలని చెప్పారు. విద్యార్థుల మెస్ చార్జీలు, కాస్మెటిక్ చార్జీలను ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నామని, అధికారులు ఈ విషయాలకే పరిమితం కాకుండా బోధనలో నాణ్యతను పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గురుకుల విద్యాసంస్థల కార్యదర్శులు రోజూ ఒక విద్యాలయాన్ని సందర్శించి, పరిస్థితులను పరిశీలించాలని సూచించారు. ఒక పూట అక్కడే ఉండి అన్ని విషయాలను సమీక్షించాలని ఆదేశించారు. కార్యదర్శులు ఎన్ని విద్యాసంస్థలను సందర్శించారు.. ఏ ఏ అంశాలను గమనించారు.. ఎలాంటి చర్యలు చేపట్టారు? అన్న వివరాలతో ఈ నెలాఖరులోగా నివేదిక ఇవ్వాలన్నారు. కార్యదర్శులు పర్యటించి సమస్యలు పరిష్కరించడం ద్వారా సిబ్బందికి భరోసా ఏర్పడుతుందని చెప్పారు. అద్దె భవనాల్లో ఉన్న గురుకుల విద్యాలయాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అద్దె భవనాల యజమాలతో మాట్లాడి, భవనాల్లో అన్ని సౌకర్యాలు కల్పించేలా చూడాలని, కిరాయి బిల్లులను వెంటనే చెల్లించాలని ఆదేశించారు. గురుకులాలను సందర్శించాలంటూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సమాచారమిచ్చామని, వారు సందర్శించే సమయాల్లో కార్యదర్శులు అందుబాటులో ఉండాలన్నారు. పెరుగుతోన్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈ దృష్ట్యా అధికారులు అన్ని విషయాలను పరిగణనలోకి తీసుకుని మెస్ చార్జీల పెంపుపై తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు. వీటితో పాటు కాస్మెటిక్ చార్జీలు, ట్యూటర్ల చార్జీల పెంపుపైనా నిర్ణయం తీసుకోవాలని ఆయన ఆదేశించారు. సమీక్షలో అధికారులు కె.రామకృష్ణారావు, సందీపకుమార్ సుల్తానియా, బుర్ర వెంకటేశం, గురుకుల విద్యాసంస్థల కార్యదర్శులు సైదులు, తఫ్సీల్ ఇక్బాల్, సీతాలక్ష్మి పాల్గొన్నారు.

# నవంబరు 20న 'మహా' ఎన్నికలు!




(నవంబరు 13, 20 తేదీల్లో) ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలను నవంబరు 23న ప్రకటిస్తారు. కాంగ్రెస్ నేత రాహుల్ రాజీనామా చేయడం వల్ల ఖాళీ అయిన వయనాడ్ (కేరళ)తో పాటు నాందేడ్ (మహారాష్ట్ర) లోక్‌సభ స్థానాలు, 48 అసెంబ్లీ నియోజకవర్గాలకు నవంబరు 13, 20న ఉప ఎన్నికలు నిర్వహించనున్నట్లు సీఈసీ మంగళవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నవంబరు 23న ఓట్ల లెక్కింపు జరగనుందన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ గడువు నవంబరు 26న, ఝార?ండ్ అసెంబ్లీ గడువు 2025 జనవరి 5న ముగుస్తున్నప్పటికీ రెండు రాష్ట్రాలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని ఈసీ నిర్ణయించింది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్లు దాఖలు చేసేందుకు ఈ నెల 29 వరకు గడువు ఇచ్చారు. నామినేషన్ల ఉపసంహరణకు నవంబరు 4 వరకు గడువు ఇచ్చారు. ఝార?ండ్‌లో నవంబరు 13న జరిగే స్థానాలకు నామినేషన్లు దాఖలు చేసేందుకు చివరి తేదీ అక్టోబరు 25 కాగా ఉపసంహరణకు అక్టోబరు 30 చివరి తేదీ. నవంబరు 20న జరిగే స్థానాలకు నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ అక్టోబరు 29 కాగా.. ఉపసంహరణకు నవంబరు 1 చివరి తేదీ. 288 అసెంబ్లీ స్థానాలున్న మహారాష్ట్రలో 9.63 కోట్ల మంది ఓటర్లు, 81 అసెంబ్లీ స్థానాలున్న ఝార?ండ్‌లో 2.6 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని సీఈసీ రాజీవ్ కుమార్ చెప్పారు. కాగా, వచ్చే ఏడాది ఫిబ్రవరి 15లోపు జరగాల్సిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను కూడా ఇప్పుడే జరిపించాలని ఆమ్ ఆద్మీ పార్టీ నేత అరవింద్ కేజ్రీవాల్ కోరినప్పటికీ ఈసీ పట్టించుకోలేదు. నిజానికి హరియాణా ఎన్నికలను కూడా మహారాష్ట్రతో పాటే నిర్వహించాల్సి ఉన్నప్పటికీ జమ్మూకశ్మీర్‌తో కలిపి నిర్వహించింది. జమ్మూకశ్మీర్‌లో భద్రతా సమస్యల వల్ల మహారాష్ట్రను హరియాణా నుంచి వేరు చేశామని సీఈసీ తెలిపారు. మహారాష్ట్రలో ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన, శరద్ పవార్ ఎన్సీపీ, కాంగ్రెసతో కూడిన మహా వికాస్ అఘాఢీకిబీ బీజేపీ, ఏక్‌నాథ్ శిందే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ ఎన్సీపీతో కూడిన మహాయుతి కూటమికి మధ్య హెూరాహెూరీ పోరు జరగనుంది. 2019లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 105 సీట్లు, శివసేన 56 సీట్లు గెలుచుకోగా.. ఎన్సీపీ 54, కాంగ్రెస్ 44 సీట్లు గెలుచుకున్నాయి. రాజకీయ పరిణామాలు మారి.. శివసేన కాంగ్రెస్, ఎన్సీపీలతో కలిసి (మహాయుతి) ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అనంతరం శివసేన నుంచి ఏక్‌నాథ్ శిందే, ఎన్సీపీ నుంచి అజిత్ పవార్‌లు తమ వర్గం ఎమ్మెల్యేలతో బయటికొచ్చి.. బీజేపీ మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అయితే ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 48 సీట్లలో కేవలం 9 సీట్లే గెలుచుకోగా, మహా వికాస్ అఘాఢీ 30 సీట్లు గెలుచుకుంది. తాజాగా శిందే సర్కారులోనూ విభేదాలు బయటపడుతున్నాయి. ఈ క్రమంలో మహా వికాస్ అఘాఢీ, మహాయూతి కూటముల మధ్య హెూరాహెూరీ పోరు జరగనుంది. ఇక 2019లో ఝార?ండ్‌లో జేఎంఎం 30 సీట్లు, కాంగ్రెస్ 16 సీట్లు గెలుచుకోగా, బీజేపీ 25 సీట్లు సాధించింది. ఈ ఎన్నికల్లో కూడా జేఎంఎం-కాంగ్రెస్ కూటమిబీ బీజేపీ మధ్య గట్టి పోటీ నెలకొననుంది. కాగా, మహారాష్ట్రలో ఎన్నికలకు అతి తక్కువ సమయం ఇచ్చారని ప్రతిపక్ష పార్టీలు ఆరోపించాయి. కేవలం 35 రోజులే సమయం ఇచ్చారని విమర్శించారు. అదేసమయంలో ప్రభుత్వం భారీగా పథకాలు ప్రకటించుకునేందుకు ఈసీ అవకాశం కల్పించిందని కాంగ్రెస్ నేత విజయ్ ఆరోపించారు. అలాగే 288 స్థానాలున్న మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ఒకే దశలో ఎలా నిర్వహిస్తారని నిలదీశారు. ప్రతిపక్షాలను ఇబ్బంది పెట్టాలన్న ఆలోచనతోనే ఇలా చేశారని ధ్వజమెత్తారు. ఎన్ని కుట్రలు పన్నినా తమ కూటమిదే విజయమని ధీమా వ్యక్తం చేశారు.

## 18న ఎమ్మెల్యేలు, ఎంపీలతో బాబు భేటీ

తెలిపాయి. ముఖ్యంగా, ఇసుక దందా, మద్యం షాపుల దరఖాస్తుల్లో నడిచిన సిండికేట్ వ్యవహారాల్లో అక్కడకక్కడ కొందరు ఎమ్మెల్యేలు బెదిరింపులకు పాల్పడినట్లు వార్తలు వచ్చాయి. దీనిపై 'ఆంధ్రజ్యోతి' కథనాలు ప్రచురించింది. ఈ వ్యవహారాలు సోషల్ మీడియాలోనూ వైరల్ అయింది. ఇలాంటి నేతలను గుర్తించి ఇప్పటికే అధిష్ఠానం వారికి గట్టి సంకేతాలు అందించింది. జిల్లాల్లో కొందరు ఎమ్మెల్యేల తీరుపై టీడీపీ కార్యకర్తలు సైతం అసంతృప్తితో ఉన్నారు. వారిని కట్టడి చేయాలంటూ చంద్రబాబుకు మొరపెట్టుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే ఎమ్మెల్యేలు, ఎంపీల భేటీ ఏర్పాటు అయినట్టు, ఈ భేటీలో అందరికీ అధినేత దిశానిర్దేశం చేస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా.. పార్టీ కట్టుబాట్లకు కట్టుబడి ఉండాల్సిందేనని చంద్రబాబు స్పష్టం చేయనున్నారు. అక్రమ, అవినీతి, అధికార దుర్వినియోగానికి సంబంధించిన వ్యవహారాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలతోపాటు వారి కుటుంబసభ్యులూ ఎక్కడా తల దూర్చడానికి వీల్లేదని గట్టిగా చెప్పనున్నారు. పార్టీకి, ప్రభుత్వానికి అప్రతిష్ఠను తెచ్చే పనులు చేసినట్టు తన దృష్టికి వస్తే సహించేది లేదని, నాయకుడి నుంచి కార్యకర్త వరకు... అందరికీ ఇదే వైఖరి వర్తిస్తుందని చంద్రబాబు తేల్చిచెప్పనున్నారు. ఏ కొద్దిమందికో కాకుండా అందరినీ ఒకే హాలులో కూర్చోబెట్టి చంద్రబాబు మాట్లాడతారు. అయితే, తీవ్రమైన ఆరోపణలను ఎదుర్కొంటున్న కొందరు ఎమ్మెల్యేలను మాత్రం విడి విడిగా ఒక్కొక్కళ్లను పిలిపించి మాట్లాడతారు. పద్ధతి మార్చుకోవాలని, బరితెగింపును సహించేది లేదని వారికి స్పష్టం చేస్తారు. కాగా, దీని కొనసాగింపుగా శనివారం,పంతొమ్మిదో తేదీన కూడా మరో సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. ఎమ్మెల్యేలుగా లేని నియోజకవర్గ ఇన్‌చార్జులు, ముఖ్య నేతలతో ఈ సమావేశం జరుగుతుందని పార్టీ వర్గాలు తెలిపాయి. ఆయా నియోజకవర్గాల్లో రాజకీయ పరిస్థితి, సభ్యత్వ నమోదుకు సంబంధించిన అంశాలను ఈ భేటీలో సమీక్షించనున్నట్లు పేర్కొన్నాయి.

## ఐటీఐ, పాలిటెక్నిక్ చదివిన ప్రతి ఒక్కరికీ ఉద్యోగం...

## తమ విజన్ వెల్లడించిన నారా లోకేశ్

50 వేల మంది బ్లూకాలర్, నర్సింగ్ ఉద్యోగుల అవసరం ఉందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 29 మోడల్ కెరీర్ సెంటర్లు మంజూరు కాగా, 12 ఇప్పటికే ప్రారంభమయ్యాయని అధికారులు తెలుపగా, మిగిలినవి కూడా సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు.

**నెలాఖరు నాటికి స్కిల్ సెన్సస్ పూర్తి చేయాలి**

మంగళగిరి నియోజకవర్గంలో కొనసాగుతున్న స్కిల్ సెన్సస్ పురోగతిపైనా మంత్రి లోకేశ్ సమీక్షించారు. ఇప్పటివరకు 63,966 గృహాల్లోని 1,12,680 మందికి (42%) నైపుణ్య గణన పూర్తయిందని చెప్పారు. నియోజకవర్గంలో నెలాఖరు నాటికి స్కిల్ సెన్సస్ పూర్తిచేయాలని, ఇక్కడ గుర్తించిన లోపాలను సరిదిద్ది రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సెన్సస్ కు శ్రీకారం చుడతామని అన్నారు. స్కిల్ సెన్సస్ డేటాను ఇన్ఫోసిస్ వంటి ప్రఖ్యాత సంస్థలతో ప్రీవాలిడేషన్ నిర్వహించాలని సూచించారు. రాష్ట్రంలో కొత్తగా రాబోయే పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా స్కిల్ సెన్సస్ డేటా సిద్ధం చేయాలని చెప్పారు. స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ అధికారులతో రాష్ట్రంలోని ప్రధాన కంపెనీల హెచ్‌ఆర్ లతో మాట్లాడి వారి అవసరాలను తెలుసుకోవాలని సూచించారు.

**మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యుయెలరీ పార్క్ ఏర్పాటు**

మంగళగిరి నియోజకవర్గంలో జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు ఏర్పాటుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. కర్నాటకలోని ఉడిపిలో ఉన్న జెమ్స్ అండ్ జ్యుయలరీ సెంటర్ ను అధ్యయనం చేశామని, త్వరలో ఆ సంస్థ అధికారులను రాష్ట్రానికి ఆహ్వానించి, వారి సూచనలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. విశాఖపట్నంలో 7 ఎకరాల విస్తీర్ణంలో నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని లోకేశ్ కోరారు. స్కిల్ డెవలప్ మెంట్ విభాగం అభివృద్ధి చేస్తున్న నైపుణ్యం పోర్టల్ ను కేంద్ర ప్రభుత్వ జాబ్ పోర్టల్ తో అనుసంధానించే అంశాన్ని పరిశీలించాలని సూచించారు.



# 'హంటర్ కిల్లర్స్' వచ్చేస్తున్నాయ్!

### అమెరికా నుంచి 31 ప్రిడేటర్ డ్రోన్ల కొనుగోలుకు డీల్

### చైనా సరిహద్దుల్లో మోహరించనున్న భారత్

న్యూఢిల్లీ, అక్టోబరు 15: చైనా, పాకిస్థాన్‌ల వెంబడి సరిహద్దులు, హిందూ మహాసముద్ర ప్రాంతాల్లో సైనిక శక్తిని పెంచుకునే దిశగా భారత్ మరో ముందడుగు వేసింది. దీనికోసం ఆకాశంలో నిరంతరం నిఘాపెట్టే 'హంటర్ కిల్లర్' డ్రోన్లను రంగంలోకి దించనుంది. ఈ మేరకు అత్యాధునిక ఎంక్యూ-9బీ సాయుధ ప్రిడేటర్ డ్రోన్ల కొనుగోలు చేసేందుకు అమెరికాతో కీలక ఒప్పందం చేసుకుంది. అమెరికన్ డిఫెన్స్ మేజర్ జనరల్ అటామిక్స్ నుంచి దాదాపు 33,615 కోట్ల వ్యయంతో 31 ప్రిడేటర్ డ్రోన్ల కొనుగోలుకు ఈ ఒప్పందం కుదిరింది. ఢిల్లీలో భారత రక్షణశాఖ ఉన్నతాధికారులు మంగళవారం ఈ డీల్‌పై సంతకాలు చేశారు. అమెరికా నుంచి ఎంక్యూ-9బీ సాయుధ డ్రోన్ల కొనుగోలుకు ప్రధాని మోదీ నేతృత్వంలోని భద్రతా వ్యవహారాల కేబినెట్ (సీసీఎస్) గతవారం ఆమోదం తెలిపింది. దీంతో అమెరికాలో అధ్యక్ష ఎన్నికలకు కొన్ని వారాల ముందే ఈ డీల్ ఖరారైంది. ఈ 31 డ్రోన్లలో భారత నౌవికాదళానికి 15, వాయుసేనకు 8, సైన్యానికి 8 చొప్పున కేటాయిస్తారు. ఎంక్యూ-9బీ 'హంటర్ కిల్లర్' డ్రోన్ అనేది ఎంక్యూ-9 'రీపర్' డ్రోన్‌కు అడ్వాన్స్‌డ్ వెర్షన్. 2022 జూలైలో అఫ్ఘానిస్థాన్ రాజధాని కాబూల్ నడిబొడ్డున అల్-ఖైదా నాయకుడు అల్-జవహరిని మట్టుబెట్టిన హెల్‌ఫైర్ క్షిపణిని ప్రయోగించింది ఎంక్యూ-9 డ్రోన్ నుంచే. దాన్ని అప్‌గ్రేడ్ చేసి ఎంక్యూ-9బీ డ్రోన్లను తీసుకొచ్చారు. ఇవి ఎక్కువ ఎత్తులోనూ ఏకబిగిన 35 గంటలకుపైగా గాల్లో ఎగరగలవు. నాలుగు హెల్‌ఫైర్ క్షిపణులు, 450 కిలోల వరకు బాంబులను మోసుకెళ్లగలవు.

# పట్టభద్రుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తా.

**ప్రైవేటు , ప్రభుత్వ నిరుద్యోగులకు బాసటగా నిలుస్తా.**

**ఫీజుల్లో రాయితీ కల్పించా..ఎంతో మందికి ఉచిత విద్య' వసతి అందించా**

**హుజురాబాద్ లో వాకర్స్ తో ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి**

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి

హుజూరాబాద్: పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని డాక్టర్ వి.నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణ కేంద్రంలో వాకర్స్ తో సమావేశమై, రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు.. నిరుద్యోగులకు బాసటగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి ప్రశ్నించే గొంతుకనై పోరాడుతానని వెల్లడించారు. 34 యేండ్ల లో ఎంతోమంది నిరుపేద విద్యార్థులకు ఫీజుల్లో రాయితీ కల్పించామని.. చాలా మందికి ఉచిత విద్యతో పాటు వసతి కల్పించామని వారంతా ఉన్నతమైన ప్రభుత్వ ఉద్యోగల తో పాటు విదేశాల్లో స్థిరపడ్డారని గుర్తు చేశారు. కొంతమంది తనపై చేస్తున్న దుష్ప్రచారం కేవలం రాజకీయ విమర్శలే అని కొట్టి పారేశారు.. విద్యా ఉద్యోగ అవకాశాలు కల్పించి నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఉద్దేశంతోనే తాను శాసనమండలి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని తనను ఆశీర్వదించి గెలిపిస్తే విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ యువతకు ఉపాధి



మార్గాలు చూపడమే లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు.. విలువలతో కూడిన విద్యను అందించాలనే తపనతో పెద్దల సభలోకి వెళ్లేందుకు నిర్ణయం తీసుకున్నానని, ప్రభుత్వ , ప్రైవేట్ ఉద్యోగుల సమస్యలు తీర్చడంతో పాటు వృత్తి నైపుణ్య కోర్సులను ప్రవేశపెట్టడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. పట్టభద్రులంతా తనను గెలిపిస్తే చట్టాల రూపకల్పనతోపాటు ,నిరుద్యోగ సమస్య నిర్మూలన ఎజెండాగా పనిచేస్తానని హామీ ఇచ్చారు.

# రోగులపట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేదే లేదు

**పథకం మార్చిన పరవాలేదు కేసీఆర్ కిట్, కంటి వెలుగు అమలు చేయండి**

**హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**నిన్న జరిగిన సంఘటనకు ఆసుపత్రి తనిఖీ చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే**



జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి

హుజూరాబాద్:వివిధ ప్రాంతాల నుంచి చికిత్స కోసం నిత్యం వందలమంది ప్రభుత్వాసుపత్రికి వస్తుంటారని, వారి ఆరోగ్యం పట్ల ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు,సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే సహించేదే లేదని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం హుజురాబాద్ ప్రభుత్వాసుపత్రి ఆకస్మిక తనిఖీ అనంతరం డాక్టర్లు సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గర్భిణీల పట్ల సోమవారం డాక్టర్లు డెలివరీ నిర్వహించకుండా ఆలస్యం చేయడంపై ఆయన తీవ్రంగా మండిపడ్డారు. పేదల ఆరోగ్యం కోసమే ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ ఉంటుందని, ఒక్క రోగి కూడా ఆస్పత్రిలో ఇబ్బంది పడకూడదని అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నప్పుడు ప్రభుత్వాసుపత్రిలో వైద్యం పూర్తిస్థాయిలో అందేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ స్థాయిలో చికిత్స అందడం లేదని అన్నారు. ప్రభుత్వ తీరు చూస్తుంటే దున్నపోతుపై వర్షం పడినట్లుగా ఉందన్నారు. కెసిఆర్ హయాంలో హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకు 200లకు పైగా డెలివరీలు జరిగేవని ప్రస్తుతం ఆస్థాయి గణనీయంగా పడిపోయింది అన్నారు. గత రెండు నెలలుగా ప్రభుత్వ ఆసుపత్రి పై ఒత్తిడి తీసుకురావడంతో డెలివరీల సంఖ్య వందకు పెరిగాయని భవిష్యత్తులో వీటిని 200 పెంచాలని డాక్టర్లకు సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కోపం ఉంటే కెసిఆర్,



బీఆర్ఎస్ నాయకుల మీద తీర్చుకోవాలి తప్పా పేద ప్రజల పైన కాదన్నారు. హుజురాబాద్, జమ్మికుంట ఆసుపత్రిలో వైద్య సిబ్బంది కొరతగా ఉందని వెంటనే పూర్తిస్థాయిలో సిబ్బందిని నింపాలన్నారు. హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి ఒక గైనకాలజిస్ట్ తో పాటు అనస్తిష్టును వెంటనే కేటాయించాలని, అలాగే జమ్మికుంట కూడా గైనకాలజిస్టు నియమించాలన్నారు గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్ తో పాటు డెలివరీ అయిన తర్వాత కెసిఆర్ కిట్ ని కూడా అందించాలన్నారు. కెసిఆర్ కిట్ కి పేరును మార్చిన పరవాలేదని, గర్భిణీ స్త్రీలకు గతంలో మాదిరిగానే ఆడపిల్ల పుడితే 13000 మగ బిడ్డ పుడితే 12000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కంటి వెలుగు కార్యక్రమాన్ని కూడా తిరిగి చేపట్టాలన్నారు. డాక్టర్లపై తమకు గౌరవం ఉందని ఆ గౌరవాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ తనిఖీల్లో ఎమ్మెల్యే వెంట అడిషనల్ . డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ చందూలాల్, ఆస్పత్రి సూపరింటెండెంట్ రాజారెడ్డి, ఆర్ ఏం ఓ సుధాకర్ రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ గందే రాధిక శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి

## సర్వే నెంబర్ 163 ఇందిరమ్మ ఇంటి పట్టా లబ్ధిదారులు వినతిపత్రం అందజేత

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర అక్టోబర్ 15,

కాంగ్రెస్ ప్రభుత్వ(10సం.క్రితం) ఇచ్చిన ఇందిరమ్మ ఇంటి పథకం పట్టా లబ్ధిదారులు స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు రాష్ట్ర డిప్యూటీ సీఎం మరియు విద్యుత్ శాఖ%ఁ% రెవిన్యూ శాఖామాత్యులు మల్లు భట్టి విక్రమార్క గారిని కలిసి వినతిపత్రం అందజేశారు. గత రెండు పర్యాయములు గెలిచిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇంటి పథకం లబ్ధిదారులను నిర్లక్ష్యం చేసింది. డబల్ బెడ్రూం పేరుతో ఇందిరమ్మ ఇంటి పథకం లబ్ధిదారులకు ఎటువంటి మౌలిక వసతులు సాయం కల్పించలేదు.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినందున మొదటి ప్రాధాన్యతా తమరి చేతులు మీదుగా పట్టా పొంది ఉన్న ఇందిరమ్మ పథకం లబ్ధిదారులకు ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల రాజా మరియు బాధిత లబ్ధిదారులు దాదాపుగా 14 ఏళ్ల నిరీక్షణ ఇది. మధిర ఎస్సీ కాలనీ పేదలకు ఇందిరమ్మ ఇల్లు పథకం కి 2009లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎం స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు హయాంలో దళితులకు సర్వేనెంబర్ 163 లో ఇందిరమ్మ ఇంటి పట్టాలను అందజేశారు.వైయస్ మరణానంతరం ఏర్పడ్డ పరిస్థితులు ప్రత్యేక తెలంగాణ కై ఉద్యమాలు ఆ నాలుగేళ్లు ఇంద్రమ్మ ఇల్లు నిర్మాణం చేపట్టలేదు. ఆ తర్వాత స్థానిక ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్ ఉన్నటువంటి మల్లు భట్టి విక్రమార్క మధిర ఎస్సీ కాలనీ దళితుల పాటు మధిరలో ఉన్న అన్ని వర్గాల పేదవారిని కలిపి 2014 సం. తిరిగి డ్రా పద్ధతిలో ఇందిరమ్మ ఇంటి పట్టాలను అందజేశారు. తెలంగాణ ఏర్పడక నూతనంగా వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఇంద్రిర ఇళ్ల పట్టాదారులు పట్టించుకున్నది లేదు. ఎమ్మార్పీఎస్ నాయకులు మేకల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఇంద్రిరమ్మ ఇళ్ల పట్టాదారులకు న్యాయం జరిగేలా ధర్నా నిరసనలు సంబంధిత ఉన్నత అధికారులకు అనేక వినతిపత్రులు అందించి, రిలే నిరాహారన దీక్షలూ,



ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ,సెల్ టవర్ ఎక్కి నిరసన తెలియజేస్తే పట్టాదారులకు స్థలాలు అప్పగించి చేతులు దులిపేసుకుంది టిఆర్ఎస్ ప్రభుత్వం . కనీసం రోడ్లు, కరెంటు, చేతి నీటి పంపు నిర్మాణాలు కానీ చేపట్టలేదు. వాటి నిర్మాణం కొరకు ఉన్నత అధికారులకు ఎన్ని అర్జీలు ఇచ్చిన అవి కార్యాలయాలకే పరిమితమైతున్నాయి గాని కార్యరూపం దాల్చలేదు. పదేళ్ల తర్వాత తిరిగి ఇందిరమ్మ రాజ్యం అంటూ కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడ్డది ఇప్పటికైనా మమ్మల్ని గుర్తించి ఇందిరమ్మ ఇంటి పట్టాదారులకు ఇల్లు కట్టుకొనుటకు ఐదు లక్షల స్కీం కిందికి వర్తింపజేయాలి కోరుతూ డిప్యూటీ సీఎం కి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ స్టూడెంట్ యూనియన్ నాయకులు రాజా

# జర్నలిస్టు యూసూఫ్ పై

# పెట్టిన అక్రమ కేసు వెంటనే ఎత్తివేయాలి

**రాజన్న సిరిసిల్ల ఎస్పీని కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు**

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి.

సిరిసిల్ల,అక్టోబర్ 15: జర్నలిస్టు ఎండి యూసుఫ్ పై చందుర్తి పోలీసులు పెట్టిన అక్రమ కేసును తొలగించి, జైల్లో వున్న అతనిని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు పెరుక రవి, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు,మహబూబ్ నగర్ జిల్లా కార్యదర్శి ఎం.గోపాల్ తదితరులు రాజన్న సిరిసిల్ల సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అఖిల్ మహాజన్, జిల్లా అదనపు కలెక్టర్ కిమ్యా నాయక్ లను కలిసి వినతి పత్రాలు సమర్పించారు. కేసుకు సంబంధించిన వివరాలను ఈ సందర్భంగా వారు అదనపు కలెక్టర్, ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ.. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల పోలీసులు ఇటీవల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్, సిరిసిల్ల జిల్లా మీడియా అక్రెడిటేషన్ కమిటీ సభ్యుడైన జర్నలిస్టు ఎండి యూసుఫ్ కు సంబంధంలేని ఒక కేసును అంటగట్టి అతనిపై అక్రమంగా కేసు నమోదు చేశారని తెలిపారు. యూసుఫ్ పై పెట్టిన తప్పుడు కేసును ఉపసంహరింపజేసి, అతనిని వెంటనే విడుదల చేయాలని కోరారు. తప్పు చేయని జర్నలిస్టులపై ఇలా తప్పుడు కేసులు పెట్టడం తగదని, ఈ సంఘటనపై ప్రత్యేక అధికారితో విచారణ జరిపించి జర్నలిస్టు యూసుఫ్ పై తప్పుడు కేసు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టులపై అక్రమ కేసులు ఉండవని భావించామని, కానీ అక్రమ కేసుల బనాయింపులు కొనసాగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర



ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ, జర్నలిస్టు యూసుఫ్ పై చందుర్తి పోలీసులు అక్రమ కేసు పెట్టడం సహించరానిదని అన్నారు. యూసుఫ్ పై పెట్టిన అక్రమ కేసును వెంటనే ఎత్తివేయాలని,అతనిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కార్యదర్శి కె బాపురావు, సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు పెరుక రవి, మహబూబ్ నగర్ కార్యదర్శి గోపాల్, వేములవాడ అధ్యక్షులు కొప్పుల ప్రసాద్, కార్యదర్శి, నరేందర్, నాయకులు సురేందర్, బిక్షపతి, తోట శేఖర్, చింతల శ్రీనివాస్, షరీఫ్,సత్యం, షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.



## కోణార్క్ ఎక్స్ప్రెస్ లో 10 కేజీల గంజాయి పట్టివేత

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర అక్టోబర్ 15,

ఈరోజు ఎక్సైజ్ సీఐ రామ్మూర్తి ఆధ్వర్యంలో కోణార్క్ ఎక్స్ప్రెస్ లో ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరిగిందని ఈ తనిఖీల్లో సుమారు 10 కేజీలు గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ సీఐ రామ్మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.




## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు.

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర అక్టోబర్ 15, ఎవరైనా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తూ పట్టుబడితే కట్టిన చర్యలు తీసుకుంటాం,ఇసుక రవాణాను పూర్తిగా నిషేధించిన కారణంగా అనుమతులు లేకుండా నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు, మరొక ముఖ్య విషయం ఏమనగా ఎటువంటి కూపన్స్ అనుమతుల కింద పరిగణలోకి తీసుకోబడవు, ఎవరైనా ఇసుకతో పట్టుబడితే కేసు నమోదు చేసి,వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుంది.




## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన

## చర్యలు. మధిర టౌన్ యస్ ఐ సంధ్య నారబోయిన

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర అక్టోబర్ 15,ఎవరైనా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తూ పట్టుబడితే కట్టిన చర్యలు తీసుకుంటాం,ఇసుక రవాణాను పూర్తిగా నిషేధించిన కారణంగా అనుమతులు లేకుండా నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు, మరొక ముఖ్య విషయం ఏమనగా ఎటువంటి కూపన్స్ అనుమతుల కింద పరిగణలోకి తీసుకోబడవు, ఎవరైనా ఇసుకతో పట్టుబడితేకేసు నమోదు చేసి,వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుంది.



## ఖమ్మం లో నేడు యంగ్ కమ్యూనిస్టుల వర్క్ షాప్

**- ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర అక్టోబర్ 15,

ఖమ్మం జిల్లా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు ఖమ్మం సుందరయ్య భవనంలో యంగ్ కమ్యూనిస్టుల వర్క్ షాప్ జరుగుతుందని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్ తెలియజేశారు. ఈ వర్క్ షాప్ లో యువత ఎదుర్కొంటున్న సమస్యలుబియువజన రంగ నిర్మాణం పని విధానం పై చర్చ ఉంటుందని ఈ వర్క్ షాప్ కు సిపిఎం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వీరభద్రం గారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రస్తుత దేశ రాజకీయాలుబియువకుల పాత్ర అనే అంశంపై విశ్లేషిస్తారని ఈ వర్క్ షాప్ కు జిల్లా వ్యాప్తంగా హాజరవుతారని మధిర నుంచి వైకుంఠ వెంకటేశ్వరరావు, కాశిబోయిన రమేష్, గోపీ, నవీన్, కృష్ణ, ఖాదర్, నాగుల్, సురేష్, ఆనంద్ తదితరులు ప్రతినిధులుగా హాజరవుతున్నారని తెలియజేశారు.



## మురికి కాల్వలను

## తలపిస్తున్న రోడ్లు పట్టించుకోని అధికారులు

జన సముద్రం న్యూస్ ప్రతినిధి మేడ్చల్ మల్కాజ్గిరి అక్టోబర్ 15

మేడ్చల్ మల్కాజ్గిరి జవహర్ నగర్ జయశంకర్ కాలనీ లో అధ్వానంగా మారిన రోడ్లు రోడ్లపై డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడం వలన మురికి కాలువలు రోడ్లపైకి వస్తున్న వాటర్ ని జనాలు పట్టించుకోవడం లేదు దీనివలన అనారోగ్యానికి గురవుతున్న ప్రజలు.. తక్షణమే అధికారులు స్పందించి చర్య తీసుకోవాల్సిందిగా కాలనీవాసుల విజ్ఞప్తి.,



## ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా, ప్రభుత్వ భూములను కాపాడుటకై తహసిల్దార్ కు వినతి పత్రం

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ప్రతినిధి

హుజురాబాద్: హుజురాబాద్ పట్టణంలో గల ప్రభుత్వ భూములు కబ్జాకు గురి కాకుండా మరియు సర్వేనెంబర్ 125 లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థలానికి హద్దులు నిర్ణయించి ప్రభుత్వ భూములను కాపాడుటకై హుజురాబాద్ తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. 2007లో దళితులు, ప్రజా సంఘాలు ,కళాశాల విద్యార్థి సంఘాలు ,కలిసి అక్రమలకు గురి అయిన విషయమై అప్పట్లో ఆందోళనలు చేశామని అప్పటి అధికారులు సర్వే చేసినారు కానీ హద్దుచూపలేదని అలాగే హుజూరాబాద్ లోని ప్రభుత్వ భూములు, చెరువులు ,కుంటలు రికార్డుల ప్రకారం హద్దులు నిర్ణయించి భూకబ్జా దారుల నుండి కాపాడగలరని వినతిపత్రం ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వేల్పుల ప్రభాకర్, పసుల స్వామి, కొలిపాక సమ్మయ్య, తునికి సమ్మయ్య, మార్త రవీందర్, మొలుగు రమేష్ పాల్గొన్నారు



## కామ్రేడ్ సాయిబాబా కుటుంబాన్ని పరామర్శించిన మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే

### ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని జోహార్ నగర్ లో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కామ్రేడ్ సాయిబాబా నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ నాయకులు బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జి ఎన్ వీ సతీష్ కుమార్, బి కే శ్రీనివాస్ గుండా నిరంజన్, పిట్టల శ్రీనివాస్, సంతోష్ రాందాస్, డివిజన్ అధ్యక్షులు వినోద్ యాదవ్, సంపత్ గౌడ్ ,ఉమేష్ సింగ్, వైనాల ప్రవీణ్, సత్యనారాయణ ఫారూఖ్, వెంకటేశ్వరరావు, చుంకు శ్రీనివాస్, సందీప్ గౌడ్, రఘు యాదవ్, షకీల్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.




## దివ్యాంగుల పోరాట ఫలితమే దివ్యాంగుల జాబ్ పోస్టల్ దివ్యాంగుల అధ్యక్షులు మేకల అశోక్ కుమార్ ముదిరాజ్

శేరిలింగంపల్లి, అక్టోబర్ 15 జన సముద్రం న్యూస్ శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ఉన్న దివ్యాంగుల సోదరీ సోదరమనుల మీ అందరి పోరాట ఫలితమే ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి దివ్యాంగుల ఉపాధి అవకాశాలకు ప్రత్యేక జాబ్ పోర్టల్ ను సోమవారం సచివాలయంలో మంత్రి సీతక్క ఆవిష్కరించారు.దివ్యాంగుల జాబ్ పోర్టల్ నీ ఆవిష్కరించి నందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు ధన్యవాదాలు తెలియజేశారు అశోక్ కుమార్ శేరిలింగంపల్లి నియోజకవర్గం దివ్యాంగ కుటుంబ సభ్యులకు అభినంద నలు ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లి మన హక్కులు సాధించుకుందాం అని తెలియ జేశారు



## ఇందిరమ్మ గృహ కమిటీలు అఖిలపక్షం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలి

### - సిపిఎం మండల నాయకులు

దామరచర్ల మండలం.అక్టోబర్ 15.(జనసముద్రం న్యూస్):

మండలంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ గృహ పథకాల కమిటీలు ఏర్పాటు చేసి అర్హులైన లబ్ధిదారులకు పథకాలు పంపిణీ చేయాలని గ్రామాలలో మండలాలలో కమిటీలు వేస్తున్న సమయంలో అఖిలపక్ష నాయకులను కలుపుకొని సమన్వయ కమిటీలు ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాలోతూ వినోద్ నాయక్ అన్నారు,ఇట్టి సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ న్యాయంగా కమిటీలు వేసినప్పుడు మాత్రమే అర్హులైన పేదలకు ఇల్లు లేని వారికి యదార్థంగా వాస్తవంగా వారికి లబ్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు,కమిటీలు కూడా గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి కమిటీలు ఏర్పాటు చేయాలని ఈ విధంగా కమిటీలు వేయని పరిస్థితిలో ఏకపక్ష కమిటీల ద్వారా పేదలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని అన్నారు,ఇప్పటి వరకు వేసిన కమిటీలు ఏకపక్ష కమిటీలు కాబట్టి వాటిని వెంటనే రద్దుచేసి అఖిలపక్ష ఆధ్వర్యంలో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు,లేనిపక్షంలో పథకం అందని అర్హులైన పేదలను సమీకరించి మండల కేంద్రంలో ధర్నాలు,రాస్తారోకోలు ఉద్యమ కార్యచరణల నిర్వహిస్తామని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పాపా నాయక్,ఎర్ర నాయక్,కోటిరెడ్డి,దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

## వరి కోతలు మొదలైన పత్తాలేని కొనుగోలు కేంద్రాలు.. ఊసేలేని బోనస్ ముచ్చట..?

**కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడానికి వచ్చే మంత్రిని, కాంగ్రెస్ నాయకులను రైతులు నిలదీయాలి**

**నాట్లు వేయకముందు ఇవ్వాల్సిన రైతు భరోసాను కోతకాలం వచ్చినా ఇవ్వని కాంగ్రెస్ సర్కారు**

**రుణమాఫీ పూర్తయ్యేది ఎప్పుడు.. రైతు భరోసా వచ్చేది ఎన్నడు..?**

**ఓట్లు వేసింది కాంగ్రెసోళ్లకు అయితే రైతులు సమస్యలను కలెక్టర్ ను అడగాలనడం విడ్డూరం**

**మాట నిలబెట్టుకోలేని ముఖ్యమంత్రి అని రైతులకు తెలిసిపోయింది**

**బోగస్ మాటలు ఆపి.. రైతులకు బోనస్ ఇవ్వండి**

**హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ధ్వజం**




జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ అక్టోబర్15:-ఆరుగాలు శ్రమించే రైతులను రాజులను చేస్తామని, అధికారం చేపట్టిన రోజే పంట పెట్టుబడి సాయం కోసం రైతు భరోసా అందజేస్తామని,అన్నదాతలు ఎవరు అడగని, ఆచరణలో అమలు కానీ హామీలు ఇచ్చి, అబద్దాల పునాదులపై గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇచ్చిన హామీలను విస్మరించి రైతులను తీవ్ర ఇబ్బందులపాలు చేస్తోందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. మంగళవారం సతీష్ కుమార్ ఒక ప్రకటనలో ఈ విధంగా పేర్కొన్నారు. వరి కోతలు మొదలైన ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం ఊసే లేకపోవడం, వడ్లకు ఇస్తామన్న బోనస్ హామీ బోగస్ గా మారడం చూస్తుంటే, కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనమని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు బోగస్ మాటలు ఆపి రైతుల పండించిన ధాన్యానికి బోనస్ ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్న పెట్టుబడి సాయం ఇవ్వలేదని, ఏకకాలంలో రుణమాఫీ చేయడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు.రైతులకు పెట్టుబడి సాయం అందజేయడంతో పాటు వారు పండించిన ధాన్యానికి బోనస్ ఇవ్వాలని, కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దాన్యం సేకరించాలని డిమాండ్ చేశారు.పది నెలల పాలనలో ముఖ్యమంత్రికి రైతులు, ప్రజలు అంటే పట్టింపు లేదనీ, మొదటి సంతకం రుణమాఫీ మీద అన్నడని..తర్వాత డిసెంబర్ 9,ఇక ఆగష్టు15 అని బుకాయించి తీరా కొమురెల్లి మల్లన్న, యాదాద్రి నర్సన్న, భద్రాద్రి రామయ్య,సమ్మక్క సారలమ్మ మీద ఒట్టు పెట్టీ మొనగాడి లెక్క మాట్లాడిన రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ఎందుకు నిలబెట్టుకోలేకపోయారని ప్రశ్నించారు.రైతు బంధు,రుణమాఫీ,పింఛన్లు,మహాలక్ష్మి ఇస్తామని.. ఇప్పుడు సడి సప్పుడు లేదనీ, ఒకవేళ రుణమాఫి అయితే,ప్రస్తుతం కేసీఆర్ పాలనను రైతులు ఎందుకు గుర్తు చేసుకుంటున్నారని ప్రశ్నించారు.సవాలక్ష సాకులు పెట్టీ రైతు రుణమాఫీ ఎగవెట్టే ప్రయత్నం చేస్తుందని,రైతులు, ప్రజలు ముఖ్యమంత్రి పై మండిపడుతున్నారని చెప్పారు. వరంగల్లో ప్రకటించిన రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయాలని లేకుంటే ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. అన్ని రకాల పంటలకు 500 బోనస్ అని, ఇప్పుడు సన్నాలకి మాత్రమే అని సన్నాయి నొక్కులు నొక్కుతున్నడని ఆరోపించారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలు చేయకపోవడంతో రేవంత్ రెడ్డి దయ వల్ల రాహుల్ గాంధీ మీద నమ్మకం లేకుండా పోతుందన్నారు. రైతులందరికీ రైతు బంధు ఇవ్వాలని, రైతులదరికి రుణమాఫీ చేసేదాకా వదిలి పెట్టమన్నారు. ఒక్క బస్సు తప్ప ఆరు గ్యారెంటీలు తుస్సేనన్నారు.ప్రభుత్వం మాటలు నమ్మి 2 లక్షల పైన అప్పు కడితే రుణమాఫీ కాలేదని, ముఖ్యమంత్రి.. ఇంకెప్పుడు చేస్తావ్. నీకు చెవులు, కళ్ళు ఉంటే చెయ్యాలని, రైతుల మీద మిత్తి పడుతున్నది. నువ్వు మాఫీ చెయ్యకుంటే రైతుల పరిస్థితి ఏం కావాలని ప్రశ్నించారు.రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ప్రభుత్వానికి కనిపించడం లేదా..రైతుల కన్నీళ్లు చూస్తే రాతి గుండెలు కూడా కరుగుతాయి కానీ రేవంత్ రెడ్డి గుండె మాత్రం కరగడం లేదని దుయ్యబట్టారు. కరోనా సమయంలో మాజీ సీఎం కేసీఆర్ రైతుల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు నిలిపివేసి, రైతుల కోసం రైతుబంధు ఇచ్చారని గుర్తు చేశారు. రైతు గుండె కేసీఆర్ అని, అందుకే రైతు బంధు,రైతు బీమా, రుణమాఫీ చేసిండని చెప్పారు.అన్ని పంటలకు బోనస్ అని ఇప్పుడు సన్నాలకు మాత్రమే ఇస్తున్నారని, అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వం చేసిన మోసాలను ప్రతిపక్షంగా వెంటపడి అడుగుతామన్నారు. రైతులెవరు ఆధైర్య పడొద్దని,బిఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి మీకు రుణమాఫీ అమలు చేయిస్తామన్నారు. వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు వచ్చే మంత్రిని,కాంగ్రెస్ నాయకులను నిలదీయాలని, నియోజకవర్గ రైతులను కోరారు.బీఆర్ఎస్ అధికారంలో ఉన్న,ప్రతిపక్షంలో ఉన్న,ఎప్పుడూ ప్రజల పక్షమే పరితపిస్తామన్నారు. వరదల వల్ల పంట నష్టం పోయిన రైతులకు 10 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## పట్టభద్రుల సమస్యలను పరిష్కరిస్తానన్న ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి గారు

జనసముద్రం న్యూస్ (హుజురాబాద్):





ఈరోజు జరిగిన వాకర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హుజురాబాద్ గ్రౌండ్లో మన రాష్ట్రాభివృద్ధి కోసం, మన భవిష్యత్తు కోసం ఈరోజు మీ ముందుకు వచ్చాను. నాకో దృష్టి ఉంది %-% మా ప్రాంతం అభివృద్ధి చెందాలని, ప్రతి వ్యక్తి కు సమాన అవకాశాలు దక్కాలని. హుజురాబాద్ వారు గౌరవం గా నన్ను మద్దతు చేయాలని నేను కోరుకుంటున్నాను. మేము ప్రజల కష్టాలను అర్థం చేసుకుని, వారికి సరైన పరిష్కారాలు అందించడానికి కృషి చేస్తాము. నిరుద్యోగ సమస్యలు, విద్యా లోపాలు, నిరుద్యోగ సమస్యలు %-% ఇవన్నీ మా ప్రాధాన్యతలో ఉంటాయి. నిరుద్యోగ అభ్యున్నతి, యువతకు ఉద్యోగ అవకాశాలు, విద్యాభివృద్ధి, వైద్య సేవల విస్తరణ ఇవన్నీ మేము ముందుకు తీసుకెళ్లే ముఖ్య బాటలు. మన ప్రాంతంలో బతుకు బాటను మెరుగుపరచడానికి, మీ పిల్లల భవిష్యత్తును దృఢంగా చేయడానికి, మన స్వేచ్ఛకు నిజమైన అర్థం ఇవ్వడానికి, మీ మద్దతు నాకు చాలా ముఖ్యం. మీతో కలసి పనిచేసేందుకు నేను సిద్ధంగా ఉన్నాను. ఇప్పుడు మేము ఆలోచించా ల్సిన సమయం వచ్చింది ఎవరు మా గ్రామం, మా ప్రాంతం పట్ల కృషి చేస్తారు? మంచి నాయకత్వం కోసం మీ ఓటు అమూల్యం. మీరు నాకు మీ ఆశీర్వాదాన్ని ఇచ్చి, మమ్మల్ని గెలిపించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. నేను ఎంతోమందికి పేద విద్యార్థులకు తక్కువ ఫీజుతో వారి భవిష్యత్తును తీర్చిదిద్దాము. అదేవిధంగా మన శాసనసభలో ఎన్నో రకమైన విద్యా ఉద్యోగాల పట్టభద్రుల సమస్యలపై గలాన్ని ఎత్తి సమస్యలను పరిష్కరిస్తానని మనస్ఫూర్తిగా చెప్తున్నాను. కావున మీరు మీ యొక్క అమూల్యమైన ఓటును నాకు వేసి నన్ను బలపరిస్తే ఖచ్చితంగా మన యొక్క సమస్యలను పరిష్కరిస్తాను. మీ భవిష్యత్తు కోసం, మీ పిల్లల కోసం, మన ప్రాంతం కోసం %-% నన్ను గెలిపించండి.









## పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న 'డా.కె. సోమయ్య'

**- యువతకు స్ఫూర్తిదాయకం.... రోగుల పాలిట దైవం**

**- ఏజన్సీ ప్రజల మన్ననలు పొందుతున్న డాక్టర్**

"వైద్య విద్య ఖరీదైన రోజుల్లోనే ఎంతో కష్టపడి వైద్యవిద్యనభ్యసించారు... ఎంతో మంది యువతకు ఆదర్శంగా, స్ఫూర్తిదాయకంగా నిలిచారు. మూడు దశాబ్దాలుగా భద్రాచలం ఏజన్సీ ప్రాంత ప్రజలకు సేవలందిస్తూ వారి మన్ననలు పొందుతున్నారు. ఎంతో మంది పేదల గుండెల్లో 'దేవుడి'లా సుస్థిర స్థానం సంపాదించుకున్న 'డా.కె. సోమయ్య' గురించి 'జన సముద్రం న్యూస్' ప్రత్యేక కథనం".

జన సముద్రం న్యూస్, అక్టోబర్ 15 (భద్రాచలం):



నిద్రాహారాలు మాని నిరంతరం రోగుల సేవలో తరిస్తూ ఒక్కోసారి కుటుంబాలను త్యజించి ఆసుపత్రులలోనే గడుపుతూ తమ ప్రాణాలను పణంగా పెట్టి నిత్యం ప్రజల జీవితాల్లో వెలుగులు, స్ఫూర్తిని నింపుతుంటారు వైద్యులు. సరిగ్గా ఈ కోవకే వస్తారు ఏజన్సీ ప్రాంతమైన భద్రాచలంలో 'కె. జె. లిస్టర్స్ నర్సింగ్ హోమ్ నిర్వహకులు డా.కె. సోమయ్య. సుమారు మూడు దశాబ్దాలుగా ఏజన్సీ ప్రాంత ప్రజలకు వైద్య సేవలందిస్తూ ముఖ్యంగా పేద ప్రజలకు అండగా నిలుస్తున్నారు. మందులు ఒక వ్యక్తికి రోగం నయం చేస్తాయనడంలో సందేహం లేదు, కానీ శ్రద్ధ గల వైద్యులు రోగులను వ్యాధితో పోరాడటానికి ప్రేరేపిస్తారు. ఇందుకు ఉదాహరణే డా.సోమయ్య. తరచుగా డాక్టర్ సోమయ్య వద్దకు వెళ్ళే ఓ వ్యక్తికి డెంగ్యూ జ్వరం వచ్చి రక్తకణాలు పడిపోయాయి. మెరుగైన వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్ళాని డాక్టర్ సూచించినా, సదరు రోగికి డాక్టర్ పై ఉన్న నమ్మకంతో మీరే ఎలాగైనా తగ్గించాలండీ, రెక్కాడితే డొక్కాడని పేదవాడిని, నా దగ్గర అంత డబ్బులు లేవని డా. సోమయ్యను కోరగా, రోగి పరిస్థితి విషమంగా ఉన్నా వ్యాధితో పోరాడేలా రోగిని ప్రేరేపించి, బాధిత రోగికి డెంగ్యూకు చికిత్స అందించారు. కోలుకున్న ఆ వ్యక్తి రెండు చేతులెత్తి దండం పెట్టాడు, జీవితాంతం మీకు కృతజ్ఞుడై, రుణపడి ఉంటాను అనే విధంగా తన భావాన్ని వ్యక్తపరిచాడు. ఇలాంటి సంఘటనలు మూడు దశాబ్దాల కాలంలో తన ఆసుపత్రిలో ఎన్నో చూశారు డా. సోమయ్య. పేదల పెన్నిదిగా పేరుగడించారు. ఎంతో మంది పేదల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. వేల కుటుంబాల్లో వెలుగులు నింపారు. హంగూ, ఆర్భాటాలకు, ప్రచారాలకు దూరంగా ఉండే డా.కె.సోమయ్య ప్రజల ఆరోగ్యాలను ఎల్లప్పుడూ కాపాడేందుకు ఎంతగానో శ్రమిస్తుంటారని ఆయన వద్ద వైద్యం పొందిన పలువురు రోగులు అభిప్రాయ పడుతున్నారు. మున్ముందు ఈ ప్రాంత ప్రజలకు మరిన్ని వైద్య సేలందించాలని ఆయన వద్ద వైద్యం పొందిన వారు, ఈ ప్రాంత ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

కొత్తగూడెం న్యూస్ రిపోర్టర్ కొత్తగూడెం ( ) కొత్తగూడెం మున్సిపాలిటీ 18వార్డు మేదరబస్తి, పాతకొత్తగూడెం లలో దసరా నవరాత్రుల సందర్భంగా పూజలు అందుకున్న అమ్మవారిని నిర్వాహకుల ఆహ్వానం మేరకు టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు దర్శించుకున్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ నిర్వాహకులు నాగా సీతారాములుని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుర్గరాశి సమ్మయ్య,బాలప్రసాద్, మాధవ్, స్థానిక ప్రముఖులు పురుషోత్తం, సాయిబాబా, యువజన కాంగ్రెస్ నాయకులు సతీష్, వాణి రెడ్డి, దూడల బుచ్చయ్య, కమిటీ నిర్వాహకులు , స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డిమాండ్ భారీ ర్యాలీ

మహాబూబబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ అక్టోబర్ 15 మహాబూబబాద్ పట్టణ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని కౌలు రైతులకు భూమి యజమానులకు వర్తించే అన్ని సబ్సిడీలను పథకాలను వర్తింపజేయాలని రైతులకు కౌలు రైతులకు పంట సహాయం కింద ప్రకటించిన 15000 వ్యవసాయ కూలీలకు ఏటా 12000 హామీలను వెంటనే అమలు చేయాలని నిరుద్యోగ భృతి తో పాటు ఆటో డ్రైవర్లకు ఇచ్చిన ఏట పదివేల ఆర్థిక సహాయాన్ని అమలు చేయాలని వికలాంగులు ఒంటరి మహిళలు వృద్ధులకు ఆసరా పెన్షన్ పెంపును వెంటనే అమలు చేయాలని షాదీ ముబారక్ పెళ్ళికానుక పథకాన్ని అమలు చేయాలని రుణమాఫీ కానీ రైతులకు తక్షణమే రెండు లక్షల రుణా మాపిని చేయాలని మహబూబాబాద్ పట్టణంలో 58 59 జీవో ప్రకారం సర్వే చేసిన ఇండ్ల స్థలాలకు దరఖాస్తు చేస్తున్న వారందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలని గార్ల మద్దివంచ గ్రామాల మీద పాకాల వేటిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని తదితర డిమాండ్లతోసిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని బట్టు అంజయ్య స్మారక భవనం నుండి బస్టాండ్ సెంటర్ మీదుగా మదర్ తెరిసా సెంటర్ మీదుగా అండర్ బ్రిడ్జి గవర్నమెంట్ హాస్పిటల్ నెహ్రూ సెంటర్ మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ మండల వెంకన్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బండారు ఐలయ్య లో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు దాటింది ఎన్నికల ప్రణాళిక ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా అమలు చేయలేకపోయింది ప్రభుత్వం ఏర్పడగానే ప్రజాపాలన పేరుతో ఆరు గ్యారెంటీ లో అర్హులైన వారితో హడావుడిగా దరఖాస్తులను స్వీకరించి వాటిని ఇప్పటివరకు పూర్తిగా అమలు చేయడానికి పూనుకో లేదు మహాలక్ష్మి స్కీం కింద మహిళలకు ప్రతినెల 2500 ఆర్థిక సహాయము రైతు భరోసా కింద రైతులు కౌలు రైతులకు ఏట 15 వేల రూపాయల పెట్టుబడి సహాయము వ్యవసాయకూలీ లకు సంవత్సరానికి 12, సహాయము ఇందిరమ్మ ఇండ్లు గ్యారెంటీ కింద ఇంటి స్థలాలు ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం ఉద్యమకారుల కుటుంబాలకు 250 చదరపు గజాల ఇంటి స్థలము కేటాయించి కేటాయింపు యువజన వికాస పథకం కింద విద్యార్థులకు 5 లక్షల భరోసా విద్యా భరోసా కార్డు చైయు త కింద నాలుగు వేల పెన్షన్ 10 లక్షల ఆరోగ్య శ్రీ బీమా పథకాలన్నీ అమలు చేస్తామని నేటికీ అందని ద్రాక్షగా మీగాలాయి దర్గా చేసుకున్న వారంతా వీటి అమలు కోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు రైతాంగ సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా




సదస్సులు జరిపి రైతు ప్రజాసంఘాల మేధావుల సూచనలను స్వీకరించి వాటిపై నిర్ణయం తీసుకొని అమలు చేయడంలో జపం జరుగుతుంది. రెండు లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు కాలేదు వాస్తవ కౌలు రైతులకు ప్రభుత్వం నుండి ఎలాంటి ప్రోత్సహం లేదు వారంతా అనేక సమస్యతో సతమతమవుతున్నారు. ధరణి సమస్య భూమి యజమానులకు పెను భూతంగా మారింది కొత్త రేషన్ కార్డు ఎస్సీ ఎస్టీ బీసీ డిక్లరేషన్ నిరుద్యోగ భృతి హామీ కలగనే మిగిలిందని వాళ్ళు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేయాలని పెండింగ్లో ఉన్న ఐదు లక్షల మంది రైతుల రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల ఆందోళన ఉధృతం తీవ్రతరం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలవత్ లింగన్న జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు గూగులోత్ సక్రు ఊడుగుల లింగన్న ఆలకుంట్ల సాయిలు ఎం యాకయ్య భరత్ సామ పాపయ్య లక్ష్మయ్య తర్వాత కోటేష్ జి గణేష్ ఎండి జబ్బర్ చీర యాకయ్య కుకముడి యాకయ్య అనిత కల్పన మునిత పుష్ప యాకాంబరం మామిడి వెంకన్న తదితరులతో పాటు 400 మంది ప్రజలు పాల్గొన్నారు అరుణోదయ కళాకారులతో కళా ప్రదర్శనలతో ర్యాలీ నిర్వహించడం జరిగింది విప్లవ అభివందనాలతో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాద్ జిల్లా కమిటీ



## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 15

మహబూబాబాద్ మున్సిపాలిటీ అర్బన్ 6వ వార్డు బేతోలు గ్రామంలో దివగత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు బేతోలు గ్రామంలో అబ్దుల్ కలాం యూత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు షేక్ యూసుఫ్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు పేద కుటుంబంలో జన్మించిన అబ్దుల్ కలాం ఉన్నంత విద్యాసభ్యసించి శాస్త్రవేత్తగా ఎదిగారని యావత్ ప్రపంచ దృష్టిని తన వైపు తిప్పుకున్న మహనీయుడు అని కొనియాడారు సైంటి స్ట్ గా సేవలు అందించడమే కాకుండా రాష్ట్రపతిగా దేశ అత్యున్నత పదవిని ఆదిరోహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ ఖాదర్ బాబా. షేక్ జావిద్. షేక్ ఇమ్రాన్. షేక్ గౌస్. షేక్ రియాజ్. ఎండి ఇర్ఫాన్. షేక్ ఫయాజ్. షేక్ నహెద్ బాబా. సయ్యద్ నాజర్. హర్షత్ బాబా. షేక్ ఫయాజ్. షేక్ ముజీఫ్. షేక్ షారుక్. షేక్ జహీర్. షేక్ మున్న. షేక్ హజారుద్దీన్. షేక్ రెహాన్.



## కక్ష సాధింపుతోనే వైసీపీ నేతలపై తప్పుడు కేసులు

## - మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్

జనసముద్రం న్యూస్, విశాఖపట్నం, అక్టోబర్ 15: , రాజకీయదురుద్దేశంతోనే టీడీపీ కక్ష సాధింపుతో వైసీపీ నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నారని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ విమర్శించారు. పశ్చిమ నియోకవర్గం 60వ వార్డు కార్పొరేటర్ పీ.వీ సురేష్ పై అక్రమంగా రౌడీ షీట్ ఓపెన్ చేసినందుకు నిరసనగా మంగళవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ప్లకార్డులతో వైసిపి నేతలు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మీడియాతో అమర్నాథ్ మాట్లాడుతూ తప్పుడు కేసులు పెట్టి బెదిరించి వైసిపి నేతలను టిడిపిలో చేర్చుకోవాలని చూస్తున్నారన్నారు.టిడిపి నేతల కేసులకు తాము భయపడేది లేదని స్పష్టం చేశారు. టిడిపి నేతల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని, తప్పుడు కేసులను ? న్యాయపరంగా ఎదుర్కొంటాం అన్నారు. పోలీసులు టిడిపి నేతల దగ్గరికి వెళ్లి రాజీ చేసుకోవాలని చెబుతున్నారని, టిడిపి నేతలు సినిమా పోలీసుల్లా తయారయ్యారని విమర్శించారు. పీవీ సురేష్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని, ఆయనపై రౌడీషీట్ ఓపెన్ చేయడాన్ని ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. ధర్నాలో ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, మాజీ ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్ కుమార్, మళ్ల విజయ్ ప్రసాద్, డిప్యూటీ మేయర్లు కట్టమూరి సతీష్, బాణాల శ్రీను, వైసిపి కార్పొరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.



## వాల్మీకి జయంతి వేడుకలను విజయవంతం చేయండి.

## వెనుకబడిన తరగతుల బీసీ హాస్టల్ వార్డెన్ సికిందర్ భాష

అగలి ప్రతినిధి జన సముద్రం న్యూస్ అక్టోబర్ 15,

ఈనెల17న ఉదయం పది గంటలకు జిల్లా కేంద్రం పుట్టపర్తి నందు జరుగు వాల్మీకి జయంతి సందర్భంగా వాల్మీకి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోడిపల్లి కే.యన్ రమేష్ గారిని మరియు వాల్మీకి అంతర్రాష్ట్ర కో అర్డినేటర్ మంజునాథ్ గారిని ఆహ్వానించిన వెనుకబడిన తగతుల బి.సి. హాస్టల్ వార్డెన్ సికిందర్ బాషా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వాల్మీకి జయంతి వేడుకలను జరుపుతున్నందువలన పెద్ద సంఖ్యలో వాల్మీకి కులస్తులు చేరుకొని వేడుకలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.



## మధుడి లో పొలం పిలుస్తోంది కార్యక్రమం పై అవగాహన

అగలి రిపోర్టర్ జనసముద్రం న్యూస్ అక్టోబర్ 15

మండలంలోని మధుడి గ్రామ రైతు సేవా కేంద్రాలలో ఈరోజు మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ గారు మాట్లాడుతూ ఈ 3-4 రోజుల పాటు భారీ వర్షాల కారణం గా రైతులు చాలా అప్రమత్తం గా ఉండాలి అని తెలియచేసారు. కోత కి వచ్చిన పంట ను కోయకూడదు అలాగే ముందు గా కోసిన పంటను సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవాలి అని సూచించారు,ప్రకృతి వ్యవసాయం వైపు రైతులందరూ ఆశక్తి చూపాలని రసాయనక ఎరువుల వినియోగం తగ్గిస్తూ సేంద్రీయ విధానాన్ని అవలంబించాలని తద్వారా మంచి పంటలు పండుతాయని రసాయనిక ఎరువులు పూర్తిగా తగ్గించి నాణ్యమైన పంటను పొందటానికి ఈ సేంద్రియ విధానం ఎంతో మేలు చేస్తుందని జడ్.పి.ఎన్.ఎఫ్ వారి ద్వారా రెండు యూనిట్లు అనగా ఇనగలూరు మధుడి ఉన్నాయని తెలపడం జరిగింది అలాగే అలాగే పశుసంవర్ధక శాఖ వారు రైతులకు పశువులకు ఇన్సూరెన్స్ ఉందని అలాగే డ్రిప్ రిజిస్ట్రేషన్ గురించి వివరించటం జరిగింది, ఆర్ బి ఐ కౌన్సిలర్ వారు వారి సేవల గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమం కి సర్పంచ్, ప్రజాప్రతినిధులు, రైతులు మిత్రులు జడ్పీఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొనడం జరిగింది



## భారీ వర్షాల నేపథ్యంలో పాఠశాలలకు మూడు రోజులు సెలవు

అగలి రిపోర్టర్ జనసముద్రం న్యూస్ అక్టోబర్ 15, అక్టోబర్ 15,16,17, తేదీలలో జిల్లా లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు, సెలవు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ శ్రీ సత్య సాయి జిల్లా లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు, సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో వాతావరణ శాఖ, విపత్తు నిర్వహణ శాఖ హెచ్చరికల మేరకు ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు, ఎయిడెడ్ యాజమాన్యాల కింద నిర్వహిస్తున్న అన్ని పాఠశాలలకు, ఈరోజు నుండి అక్టోబర్ 17న తేదీ వరకు ప్రభుత్వ శెలవు దినముగా ప్రకటిస్తూ, ఈ ఉత్తర్వులను సంబంధిత యాజమాన్యాలన్నీ విధిగా పాటించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో స్టేట్ డిజాస్టర్స్ మేనేజ్మెంట్ వారి సూచనలు మరియు జిల్లా కలెక్టర్ సత్యసాయి జిల్లా గారి ఆదేశములతో నేడు అనగా 15 16 17 అక్టోబర్ 2024 వ తేదీలలో పాఠశాలలకు సెలవులు ప్రకటించడమైనది అని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.

## జిల్లాలో భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## రాజంపేట పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పిల్లిండ్ల మహేష్



రాయచోటి, జనసముద్రం న్యూస్ అక్టోబర్ 15

జిల్లాలో ఈనెల 14,15,16 తేదీల్లో భారీ వర్షాలు పడుతున్న సందర్భంగా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని రాజంపేట పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పిల్లిండ్ల మహేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పిల్లిండ్ల మహేష్ మాట్లాడుతూ...పోలీస్ వ్యవస్థ, విపత్తు నిర్వహణ శాఖ అధికారులు 24ఐ7 అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం, జరగకుండా నియంత్రణ చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలని అతి భారీ వర్షాలు పడే ప్రాంతాలలో ప్రజలకు ముందస్తుగా సమాచారం ఇచ్చి వారిని అప్రమత్తం చేయాలన్నారు. ప్రజల మొబైల్ ఫోన్ లకు భారీ వర్షాలపై మెసేజ్ లు పంపి అలర్ట్ చేయాలన్నారు. వర్షాల వల్ల గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. వరద ప్రవాహాల సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని ఇరిగేషన్ అధికారులను కోరారు. వర్షాల వల్ల వాగులు, వంకలు పొంగే అవకాశం ఉన్నందున అధికారులంతా అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు సహాయక చర్యలు చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రతి అధికారి కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టేలా సిద్ధంగా ఉండాలని రాజంపేట పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పిల్లిండ్ల మహేష్ తెలిపారు.



## వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయండి మహాప్రభు

ఓబులవారిపల్లి జనసముద్రం న్యూస్, అక్టోబర్ 15.

ఆంధ్రప్రదేశ్, అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, ఓబులవారిపల్లి మండలం, ముక్కా వారి పల్లె గ్రామం నివాసి పోలి తిరుమలరెడ్డి ప్రభుత్వానికి వేడుకోలు వివరాలలోకి వెళితే ముక్కావారిపల్లె గ్రామ నివాసి పోలి తిరుమలరెడ్డి వచ్చే నూతన సంవత్సరానికి 61 సంవత్సరం పూర్తవుతున్నదని విన్నవించారు. ప్రభుత్వం తక్షణం పరిశీలించి వారికి వృద్ధాప్య పించన్ మంజూరు చేయాలని ప్రత్యేకమైన మీడియా సమావేశంలో తెలిపారు.





## మౌలిక సదుపాయాల కల్పనకు

## ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తుంది : ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రం న్యూస్, అక్టోబర్ 15, పల్నాడు జిల్లా, మాచర్ల రూరల్.

రాష్ట్రంలో ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తూ ఉందని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మంగళవారం పల్లె పండుగ సందర్భంగా మాచర్ల మండల పరిధిలోని భైరవునిపాడు, జమ్మలమడక గ్రామాలలో గ్రామం సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ గడచిన ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో రహదారులు అస్తవ్యస్తంగా తయారయ్యాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సైతం రహదారులు సరిగా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడిన విషయాన్ని ఆయన గుర్తుకు తెచ్చారు. ఎన్డీఏ కూటమి హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో అంతర్గత రహదారులతోపాటు తాగు నీరు సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు నేరెళ్ల వీరస్వామి, కూరాకుల కోటేశ్వరరావు, గుండాల శ్రీనివాసరావు, గోపిరెడ్డి, జల్లెల కొండలు, గోవిందయ్య, అధికారులు పాల్గొన్నారు.



## అబ్దుల్ కలాం జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి : ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 15, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్.



మాజీ రాష్ట్రపతి మిసైల్ మ్యాన్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. మంగళవారం అబ్దుల్ కలాం 93వ జయంతి సందర్భంగా మాచర్ల పట్టణంలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే జూలకంటి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుంచి భారతదేశం గర్వపడే స్థాయికి ఎదిగిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కలలు కనటం కాదని వాటిని సాకారం చేసుకోవడంలో పట్టుదలతో కృషి చేయాలని ఆయన చెప్పిన సూక్తి ప్రతి ఒక్కరి జీవితాలలో మార్పులు తీసుకొస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం సేవా సమితి సభ్యులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కొమెర దుర్గారావు, యెనుముల కేశవరెడ్డి, కజ్జం సైదయ్య, సూరె యల్లమంద, మేడం నాగేశ్వరరావు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
బుధవారం 16,అక్టోబర్,2024

# పల్నాడు జిల్లా కు గొట్టిపాటి రవికుమార్ ని ఇంఛార్జ్ మంత్రి గా నియమిస్తూ ఉత్తర్వులు



జనసముద్రంన్యూస్, అక్టోబర్ 15, పల్నాడు జిల్లా.
ఏపీ రాష్ట్ర ప్రభుత్వం 26 జిల్లాలకు ఇంఛార్జ్ మంత్రులను నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. ఇందులో భాగంగా పల్నాడు జిల్లాకు ఇంచార్జ్ మంత్రి గా అద్దంకి నియోజకవర్గం ఎమ్మెల్యే, విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ ని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా పల్నాడు ప్రజలు, నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు

# మాచర్ల నియోజకవర్గ రహదారుల నిర్మాణానికి రూ.117.75 కోట్లు మంజూరు.

## కేంద్రమంత్రి నితిన్ గట్కరి కి కృతజ్ఞతలు ..ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి.



మాచర్ల జనసముద్రం న్యూస్ అక్టోబర్ 15.
మాచర్ల నియోజకవర్గంలో రహదారుల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 117.75 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి తెలిపారు. సెంట్రల్ రోడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ ద్వారా నిధులు మంజూరు చేసినట్లు బ్రహ్మానంద రెడ్డి తెలిపారు. దుర్గి నుండి వెల్దుర్తి వరకు 17. 6 కిలోమీటర్లకు గాను 31 కోట్ల 60 లక్షలు, పాలు భాయ్ జంక్షన్ నుండి సత్రశాల వరకు 11.2 కిలోమీటర్లకు గాను 21.65 కోట్ల రూపాయలు, మాచర్ల నుండి విజయపురి సౌత్ 22.8 కిలోమీటర్ల గాను 31 కోట్ల రూపాయలు, లోయపల్లి నుండి లచ్చంబావి తండా వరకు 25.40కిలోమీటర్లకు గాను 33. 5 కోట్ల తో రహదారులు నిర్మించినట్లు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని రహదారుల నిర్మాణానికి నిధులు కేటాయించేందుకు కృషిచేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలకుబ్రహ్మారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా జిల్లా అధ్యక్షులు జన్మదిన వేడుకలు

## హాజరైన పామిడి టిడిపి నాయకులు, కార్యకర్తలు

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 15 ( పామిడి )
అనంతపురం జిల్లా, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు జి. వెంకటశివుడు యాదవ్, వారి స్వగృహం నందు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమం లో పామిడికి చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు, వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు, తెలిపి ఆయనకు శాలువా కప్పి పూలమాలలతో సన్మానించారు.అనంతరం. ఈ కార్యక్రమం లో పామిడి టిడిపి నాయకులు, మండల కన్వీనర్ ముసలి రెడ్డి, బొల్లు శ్రీనివాస్ రెడ్డి,గౌస్ పిరా, గీత హెూటల్ వెంకటరామిరెడ్డి,బొమ్మ మోహన్, వెంకటరమణ, శ్రీరాములు ,కరూర్ శివ, అమలి గోపాల్, నల్లబోతుల శ్రీనివాసులు, రాజు, టిడిపి సీనియర్



నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

# కోమట్లగూడెం లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన గంగారం తహసీల్దార్ రాములు



మహబూబాబాద్ జిల్లా,జనసముద్రం న్యూస్
అక్టోబర్ 15,గంగారం :
గంగారం మండలం కోమట్లగూడెం గ్రామంలో ఈ రోజు పౌర సరఫరాల సంస్థ.తెలంగాణ ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన గంగారం తహసీల్దార్ రాములు నర్సంపేట జీసీజీ మేనేజర్ దేవినాయక్ బుర్కా యాకయ్య సెంటర్ ఇంఛార్జి ఈసం స్రవంతి ఈ కొనుగోలు కేంద్రంలో ప్రభుత్వ మద్దతు ధర క్వింట ఎ రకం 2320/ రూపాయలు సాధారణ రకం 2300/ రూ.లు సన్న రకం 2320/ 500 బోనస్ గా ఉంటుందని. నాణ్యత ప్రమాణాలు ఉంటాయని తేమ 17% మట్టిపెళ్ళలు రాళు ్ళ 10% చెత్త తాలు 10% చెడిపోయిన రంగుమారిన మొలకెత్తిన పు రుగు తిన్న ధాన్యం 5.0% .పూర్తిగా తయారుకాని ముడుచుకుపోయిన ధాన్యం 3.0%. తక్కువ రకము విక్రయం 6.0% గా ఉంటాయని.రైతులు వడ్లతో తీసుకురావలసిన ధ్రువ పత్రాలు రైతులు తమ ఆధార్ కార్డు కు ఫోన్ నెంబర్ లింక్ చేసుకున తర్వాతే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని.ధాన్యం విక్రయించే సమయంలో ఓటిపి వస్తుంది కాబట్టి మొబైల్ ను రైతు దగ్గర ఖచ్చితంగా ఉండాలని.ఆధార్ కార్డు మరియు జిల్లా కలెక్టర్ చే నియమించిన అధికారి ఏఓ. ఎఇఓ ధ్రువీకరణ పత్రం . పట్టా ధారు పాస్ పుస్తకము .రన్నింగ్ లో ఉన్న రైతు బ్యాంక్ ఖాతా నెంబరు తో మొదటి పేజీ కాపి జతచేయలి అని బ్రాంచ్ మేనేజర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మెడ లక్ష్మణరావు దుర్గం కృష్ణ వెంకన్న సమ్మయ్య మల్లేష్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బి ఎర్రగుడి లో పొలంపిలుస్తోంది కార్యక్రమం



లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం
జనసముద్రంన్యూస్ అక్టోబర్ 15
లక్కీరెడ్డిపల్లి మండలం లో 15వ తేదీ మంగళవారం కోణంపేట, బి. యర్రగుడి గ్రామం నందు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు పొలంపిలుస్తోంది సమావేశం జరిగినది. ఇందులో వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖలైన ఉద్యాన, పశుసంవర్ధక, ప్రకృతి వ్యవసాయం శాఖల అధికారురులు, పాల్గొని,రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికసమాచార పరిజ్ఞానాన్ని దగ్గర చేయడం, క్షేత్ర సమస్యలకు తక్షణ పరిస్కరం సూసించడం తక్కువ పెట్టుబడి అధిక ఉత్పత్తి ఎక్కువ నికర ఆదాయం దిశగా ఉండాలని ప్రోత్సాహించడం జరిగింది.. మామిడి లో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు, చీడపీ లీడలనివారనోపాయలు తెలియచేశారు
ట్రాక్టర్లు, స్ప్రేయర్స్, తర్పాలిన్ సీట్స్, జింక్, జిప్సము పైప్స్ కావాలని రైతులు అడిగారు. ప్రకృతి వ్యవసాయం లో ఘనజీవామృతం, కషాయాల ప్రాముఖ్యత తెలియ చేశారు. 75%సబ్సిడీ తో జొన్న, మొక్కజొన్న విత్తనాలు పశువుల మేత కొరకు తీసుకోవలసిందిగా పశు సంవర్ధక శాఖ అధికారి చెప్పారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి యమ్ రమేష్ బాబు, హెచ్ ఓ నాగమణి , ఏఈఓ అనూష,కేరోలిన్, గ్రామ వ్యవసాయ సహాయకులు హరిత, ఓం సుధ తదితర అధికారులు, రైతులు పాల్గొన్నారు

# జర్నలిస్ట్ యూనియన్ జిల్లా కమిటీ ఎన్నిక

హిందూపురం,జనసముద్రం న్యూస్, అక్టోబర్ 15: ఆంధ్ర ప్రదేశ్ ఎడిటర్స్ మరియు జర్నలిస్ట్ యూనియన్ (ఏపీఈజేయు) శ్రీ సత్య సాయి జిల్లా నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షుడు మేకపాటి మాల్యాద్రి ప్రకటించారు. నూతన జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులుగా కొట్లపల్లి బాబా (ఎడిటర్, భారత్ రిపోర్టర్ దినపత్రిక), లీగల్ అడ్వైజర్ గా డి శివశంకర్ (ప్రముఖ న్యాయవాది), జిల్లా అధ్యక్షుడిగా మకాన్‌దార్ ఇమ్రాన్ అలీ ఖాన్ (ఎడిటర్, నేషనల్ న్యూస్ రిపోర్టర్ దినపత్రిక), జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎస్ రామచంద్రా నాయక్ (అసోసియేట్ ఎడిటర్, ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ దినపత్రిక), జిల్లా ఉపాధ్యక్షులుగా శంకర్ (ఎడిటర్, నిఘా చైతన్య దినపత్రిక), జాకీర్ హుస్సేన్ (ఎడిటర్, లీగల్ పాయింట్ దినపత్రిక), కోశాధికారిగా ఎస్



జబీవుల్లా (99 టివి), జిల్లా కార్యదర్శులుగా పి ఎం వట్టెన్న (జర్నలిస్ట్, సూర్య వెలుగు), శేక్షావలి (జర్నలిస్ట్, ఆర్ టి ఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ), జిల్లా కార్యవర్గ సభ్యులుగా నాగరాజు (జర్నలిస్ట్, భారత్ రిపోర్టర్), రమణ (ఎడిటర్, హెచ్ఎంఆర్ న్యూస్), ఖాదర్ బాష (జర్నలిస్ట్, ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు మకాన్‌దార్ ఇమ్రాన్ అలీ ఖాన్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రామచంద్రా నాయక్ లు మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యతలను సమర్థవంతంగా నెరవేరుస్తామని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, వారి సంక్షేమం మరియు రక్షణ కోసం పాటుపడుతామని తెలియజేశారు. ఈ అవకాశం కల్పించిన ఏపీఈజెయు రాష్ట్ర అధ్యక్షుడు మేకపాటి మాల్యాద్రి మరియు సీనియర్ పాత్రికేయులు కొట్లపల్లి బాబాకు ధన్యవాదాలు తెలిపారు.

# నీలకంఠరావుపేట దర్గా స్వామి వద్ద జండా మహెూత్సవ కార్యక్రమం

రామాపురం రాయచోటి నియోజకవర్గం
జనసముద్రంన్యూస్ అక్టోబర్ 15
అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం, రామాపురం మండలం నీలకంఠ రావు పేట దర్గా పరిధిలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ హజరత్ సయ్యద్ మహబూబ్ సుబహాని సాహెబ్ దస్తగిరి స్వామి వారి గ్యారమి జెండా మహెూత్సవము జరుగును నీలకంఠ రావు పేట దర్గా స్వామి భక్త జనాలందరికీ తెలియజేయడమేమనగా 16వ తేది బుధవారం సాయంకాలం ఐదు గంటలకు దర్గా పరిధిలో పకీరు జరబులతో జెండాల మెరవణి కార్యక్రమము వైభవముగా జరుగును. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ ఫాతిహా తరువాత తీర్థ అన్న ప్రసాదములు పంపిణీ జరుగునని తెలియజేయడమైనది- భక్త జన బృందము, నీలకంఠరావు పేట దర్గా.

# మంత్రి కొల్లు రవీంద్ర ను కలిసిన యువ నాయకుడు చవ్వకుల శరత్

రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబరు,15 విజయవాడ లోని తెలుగుదేశం సెంట్రల్ ఆఫీస్ లో గనులు మరియు భూగర్భ వనరులు ఎక్సైంజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర గారినిమర్యాదపూర్వకంగా కలిసిన అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకుడు చవ్వకుల శరత్ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ లావు



జనసముద్రంన్యూస్, అక్టోబర్ 15,
పల్నాడు జిల్లా, నర్సరావుపేట.
ఏపీ రాష్ట్రంలో సిఆర్ఐఎఫ్ పథకం కింద రాష్ట్ర రహదారుల అభివృద్ధికి 400కోట్ల రూపాయలు విడుదల చేసిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ నీ మంగళవారం ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పల్నాడు లో దుర్గి-వెల్దుర్తి రహదారి, పాలువాయి జంక్షన్ - సత్రశాల రోడ్డు (వయా పశర్లపాడు, జెట్టిపాలెం) రహదారి కి నిధులు మంజూరైనట్లు ఎంపీ తెలిపారు. అలాగే కుప్పగంజి వాగు నుంచి వోగేరు వాగు వరకు కాల్వల నిర్మాణం కోసం గ్రాంట్ విడుదల చేయాలని కేంద్ర మంత్రి ని ఎంపీ కోరారు.

# ఈ పంట నమోదులో 18 వ తేదీ వరకు తప్పులు సరిచేసుకోవచ్చు



జనసముద్రం న్యూస్ ,అక్టోబర్15 పుల్లలచెరువు ఈ పంట లో నమోదైన రైతుల వివరాలు,పంట వివరాలలో ఏవైనా తప్పులుంటే సరిచేసుకోవటానికి ఈ నెల 18 వ తేదీ వరకు గడువు ఉందని మండల వ్యవసాయాధికారిని పి.నిర్మలా దేవి అన్నారు.
మండలంలోని పెద్ద పీఆర్సీ తండా,యాంండ్రాపల్లి గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం జరిగింది.కంది పంటలో యాజమాన్య పద్ధతులను ఆమె వివరించారు.మార్కెటింగ్ శాఖ సిబ్బంది శ్రీనివాసులు మాట్లాడుతూ,రైతు బంధు పథకంలో రుణం పొందటానికి అవకాశం ఉంటుందన్నారు.
ఈకార్యక్రమంలోవిఎఎలురాంబాబు,శ్రీమతి అనితా కృష్ణ లు తెలిపారు.

# లక్కిరెడ్డిపల్లి టిడిపి ప్రచార కార్యదర్శి ని పరామర్శించిన డాక్టర్ మండి పల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్
రాయచోటి నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 15
లక్కిరెడ్డి పల్లి లో నివాసం ఉంటున్న టిడిపి ప్రచార కార్యదర్శి యనమల విశ్వనాథ్ సోమవారం రాత్రి వర్షంలో ఇంటిముందు దారిలో ప్రమాదవశాత్తు జారి కిందపడి చేయి విరుపు రావడంతో మంగళవారం హాస్పిటల్ కి వెళ్లి కట్టు కట్టించుకుని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్నాడు అని రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి లక్కిరెడ్డిపల్లి మండల యువ నాయకుడు యనమల మదన్మోహన్ ద్వారా తెలుసుకుని రాయచోటి నుంచి వర్షం పడుతున్న వర్షంలోనే విశ్వనాథ్ ఇంటికి వచ్చి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నాడు, ఎలా జరిగింది, ఆరోగ్యం కుదుటపడే వరకు విశ్రాంతి తీసుకోవాలని సలహా ఇచ్చాడు ఈ కార్యక్రమంలో యనమల మదన్మోహన్, జై చంద్రారెడ్డి, రఫీ,బీజేపీ కృష్ణయ్య నాజర్, రామాంజనేయులు,టీడీపీ యువనేస్తాం సి కె పల్లి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

సంబేపల్లి, జనసముద్రంన్యూస్ అక్టోబర్ 15:
నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు, డ్రైనేజీ కాలవలు ఏర్పాటు చేసి గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.
మంగళవారం సంబేపల్లి మండలం, దేవపట్ల గ్రామంలో సిమెంటు రోడ్డు నిర్మాణానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భూమి పూజ చేశారు.
ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ...పల్లెల్లో అభివృద్ధిని కాంక్షిస్తూ ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు ఏడు రోజులపాటు పల్లెపండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు.
పల్లెపండుగ వారోత్సవాల్లో భాగంగా గ్రామాల్లో త్రాగునీరు, విద్యుత్తు, రహదారులు, డ్రైనేజ్ వంటి మౌలిక సదుపాయాల కల్పన కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున పల్లెపండుగ వారోత్సవాలను నిర్వహిస్తోందన్నారు.
రాష్ట్రవ్యాప్తంగా 4500 కోట్లతో 30 వేల పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. దీంతో ప్రతి గ్రామంలో నూతన శోభ సంతరించుకోనుందన్నారు.
ఇప్పుడు శంకుస్థాపనలు చేసిన పనులన్నింటినీ సంక్రాంతి నాటికి పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు.
ప్రభుత్వం పల్లెలకు పూర్వవైభవం తెచ్చేందుకే పల్లె పండుగ పేరుతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.
ఈ సందర్భంగా మంత్రివర్యులు కొబ్బరికాయ కొట్టి సిమెంటు రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు.
ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులకు ట్రాఫిక్ పోలీసుల సూచనలు



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. అక్టోబర్. 15.
కృష్ణాజిల్లాపోలీస్ సూపరింటెం
డెంట్ఆర్గంగాధర రావు ఆదేశాల ప్రకారంఈరోజు గుడివాడపట్టణం
లోవాహనములకు సంబంధించిన పూర్తి రికార్డ్స్ పరిశీలించి, ట్రాఫిక్ గురించి తగు సూచనలు సలహాలు తెలియపరుస్తూ, ప్రతి వాహనదారుడు తన వాహనమును నడిపేటప్పుడు, హెల్మెట్ తప్పనిసరిగా ధరించి, లైసెన్స్ కలిగి ఉండి, ఇన్సూరెన్స్ పొల్యూషన్ కూడా, కలిగి ఉండాలని ఎట్టి పరిస్థితుల్లోనూ, మైనర్స్ వాహనము నడపకూడదని, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదని, మద్యం సేవించి వాహనం నడప రాదని, రాష్ డ్రైవింగ్ చేయకూడదని, మోటార్ సైకిల్ పై ఇద్దరు కంటే ఎక్కువ ఎక్కరాదని, ట్రాఫిక్ పోలీసు వారి సూచనలు సలహాలు పాటిస్తూ, సుఖవంతమైన ప్రయాణమును సాగించి మీ, మీ, గమ్య, స్థానాలకు చేరుకోవాలని తెలియజేశారు.

# తూ..తూ మంత్రం గా మండల పరిషత్ సమావేశం.బినామీలదే హవా



జనసముద్రం న్యూస్,
అక్టోబర్15 పుల్లలచెరువు .
మండల కేంద్రమైన పుల్లల చెరువు మండల పరిషత్ కార్యాలయంలో మంగళ వారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం తూ..తూ మంత్రంగా జరిగింది. సమావేశంలో సంబంధిత వివిధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా నివేధికాలతో సమావేశాలకు హాజరుకావాల్సివుంది.
కానీ అధికారులు నివేధికాలతో హాజరు కాకపోగా గత సంవత్సరం,రెండు సంవత్సరాల క్రితం జరిగిన పనులను,కార్యక్రమాలను ప్రతి మండల సమావేశంలో గతం లో చెప్పిందే చెప్పడం ఆనవాయితీగా మారింది.పాడిం దే..పాడరా పాచిపల్ల దాసరి అన్న చందంగా అధికారుల తీరుఉంది.సమావేశాలలో సమస్యలకు పరిష్కారం కనపడదు.ఎంపిటిసి,సర్పంచ్ లు సమస్యలు లేవనెత్తినా అధికారుల నుండి సరైన సమాధానం గాని సమస్యలకు పరిష్కారం కానీ దొరకడంలేదు.సమావేశాలు టీ,బిస్కట్ల కే పరిమితమైనాయని సభ్యులు ఆరోపిస్తున్నారు.పైగా సమావేసాలకు ఎన్నికైన ఎంపిటిసి,సర్పంచులకు బదులుగా బినామీలు హాజరవుతున్నారు.ఎన్నికైన సభ్యులే హాజరుకాకుండా బినామీలు హాజరవుతున్నా అధికారులు బినామీలతోనే సమావేశాలు జరుపుతున్నారు. సమస్యల పరిష్కారం లేని సమావేశాలేందుకని సభ్యులు అధికారులను నిలదీస్తున్నారు. ఈ సమావేశాల వల్ల మండల ప్రజలకు ఓరిగిందేమీ లేదని సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ సమావేశాలకు అన్ని శాఖల అధికారులు హాజరైన దాఖలాలు లేవు.ప్రతి సమావేశానికి కొంతమంది అధికారులు డుమ్మాకొట్టడం ఆనవాయితీగా మారింది.సమావేశాలకు హాజరుకాని అధికారులపై చర్యలు లేకపోవడం తో సమావేశాలకు డుమ్మాకొట్టడం అలవాటుగా మారింది. ఈ కార్యక్రమంలో ఎంపిపి కందుల .వెంకటయ్య,ఎంపిడివో వసంతరావు నాయక్,ఏపీవో శ్రీనివాసరెడ్డి,పశు వైద్యాధికారి నాగుల్ మీరా,వ్యవసాయాధికారిని నిర్మలాదేవి,ఏపీఎం వెంకటయ్య,విద్యుత్ ఏఈ కిషోర్ ఐసిడిఎస్ సూపర్వైజర్లు శివలక్ష్మి,సుబ్బమ్మ,ప్రభుత్వ వైద్యాధికారి లక్ష్మీ నరసింహస్వామి,ఈ ఓఆర్డీ శ్రీను,పంచాయతీ కార్యదర్సులు,సర్పంచులు,ఎంపిటిసి లు పాల్గొన్నారు.

# మానవతా విలువలకు ప్రతీక.. దేశ శాస్త్ర విజ్ఞాన రంగానికి మార్గదర్శి అబ్దుల్ కలాం.

## ప్రపంచం మెచ్చిన భారత రత్నం

రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబరు,15
అబ్దుల్ కలాం చూపిన మార్గంలో ప్రతిఒక్కరమూ నడిచి దేశ అభివృద్ధికి కృషి చేద్దాం.
రాయచోటిలో జరిగిన మాజీ రాష్ట్రపతి, ది గ్రేట్ మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా అబ్దుల్ కలాం 93 వ జయంతి కార్యక్రమంలో ఎంపీ మిథున్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర నాథ రెడ్డి ,తంబల్లపల్లె ఎంఎల్ఏ పెద్దిరెడ్డి ద్వారక నాథ రెడ్డి, మాజీ ఎంఎల్ఏ లు కొరముట్ల శ్రీనివాసులు, చింతల రామచంద్రా రెడ్డి, రమేష్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి మదనపల్లె ఇంచార్జి నిస్సార్ అహమ్మద్, మాజీ ఎంఎల్సి నరేష్ కుమార్ రెడ్డి, రాయచోటి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషలు మానవతా విలువలకు ప్రతీకగా, దేశ శాస్త్ర విజ్ఞాన రంగానికి మార్గదర్శిగా అబ్దుల్ కలాం నిలిచారని ఎంపీ మిథున్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు మరియు రాజంపేట ఎంఎల్ఏ ఆకేపాటి అమర నాథ రెడ్డి,తంబల్లపల్లె ఎంఎల్ఏ పెద్దిరెడ్డి ద్వారక నాథ రెడ్డి,మాజీ ఎంఎల్ఏ లు కొరముట్ల శ్రీనివాసులు, చింతల రామచంద్రా రెడ్డి, రెడ్డెప్ప



గారి రమేష్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి మదనపల్లె ఇంచార్జి నిస్సార్ అహమ్మద్, మాజీ ఎం ఎల్ సి నరేష్ కుమార్ రెడ్డి, రాయచోటి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, రాయచోటి జెడ్ పి టి సి వెంకటేశ్వర రెడ్డి, కోడూరు వైస్ ఎంపిపి ధ్వజారెడ్డి, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్ తదితరులు పేర్కొన్నారు. మంగళవారం రాయచోటి పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ రాష్ట్రపతి, ది గ్రేట్ మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా అబ్దుల్ కలాం 93 వ జయంతిని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమం లో నేతలు పాల్గొని అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక పరంగానూ, విద్యావేత్తగా, అధ్యాపకుడిగా, రాష్ట్రపతిగా దేశానికి విశిష్ట సేవలు అందించిన అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయ మన్నారు. సామాన్య కుటుంభంలో జన్మించి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన మహోన్నత వ్యక్తి, మిస్సైల్ మ్యాన్ గా భారత సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప ప్రజ్ఞాశాలి అని అన్నారు. రాష్ట్రపతి వంటి అత్యున్నత పదవిలోనూ ఆయన నిరాడంబర జీవితాన్ని గడిపి అందరికీ ఆదర్శనీయులుగా నిలిచారన్నారు. కలలను సాకారం చేసుకోమంటూ విద్యార్థి, యువత లోకాన్ని తట్టిలేపారన్నారు. అబ్దుల్ కలాం బాటలో విద్యార్థులు,యువత నడవాలని వారు సూచించారు. దేశవిదేశాల్లోభారతదేశఖ్యాతినిచాటినమహనీయుడు కలాం అని వారు కొనియాడారు

ఈ కార్యక్రమంలో జిల్లా పరిధిలోని కౌన్సిలర్లు ఎంపిటీసీ లు, సర్పంచులు , వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# జిల్లాలో తిరుగులేని శక్తిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీబలోపేతం



రాయచోటి జనసముద్రం న్యూస్ అక్టోబరు,15
అన్నమయ్య జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తల సమావేశం లో పాల్గొన్న ఎంపీ మిథున్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆకేపాటి అమర నాథ రెడ్డి , మాజీ ఎంఎల్ఏ లు కొరముట్ల శ్రీనివాసులు, చింతల రామచంద్రా రెడ్డి, రెడ్డెప్పగారి రమేష్ కుమార్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి మదనపల్లె ఇంచార్జి నిస్సార్ అహమ్మద్ రాయచోటి లోని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం అన్నమయ్య జిల్లాలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయిసమన్వయకర్తల సమావేశంనిర్వహించారు. జిల్లాలోపార్టీబలోపేతానికిచేపట్టవలసిన చర్యల గురించి విస్తృతంగా చర్చించారు.
జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కమిటీల ఏర్పాటు, అనుబంధ సంఘాల కమిటీల నియామకాలను కూడా నియోజకవర్గాలఇంఛార్జీలసూచనలతో,జిల్లాసీనియర్నాయకులసలహాతోత్వరలోనేపూర్తిచేయాలని,ప్రతిపదహైదు రోజులకొకసారినియోజకవర్గ పరిధిలో పార్టీ కార్యకర్తలు, నాయకులుతో సమావేశాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు తోడుగా నిలిచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని జిల్లాలో తిరుగులేని శక్తిగా తయారు చేయడమే తమ లక్ష్యమని నేతలు తెలిపారు.

మాజీ ఎంఎల్సి నరేష్ కుమార్ రెడ్డి, రాయచోటి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, మాజీ డిసిఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి, జెడ్ పి టి సి వెంకటేశ్వర రెడ్డి ,మైనారిటీ జిల్లాఅధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల విపత్తును సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్న జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**- లోతట్టు ప్రాంతాలలో డ్రోన్ల వినియోగంతో ఎప్పటికప్పుడు పరిస్థితి అంచనా**
**-డ్రోన్ ద్వారా ముందస్తు సమాచారంతో... తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా యంత్రాంగం దృష్టి**
**- జిల్లా యంత్రాంగం యావత్తు సదాసిద్ధంగా ఉండేలా స్వీయ పర్యవేక్షణ చేస్తున్న జిల్లా కలెక్టరు, జాయింట్ కలెక్టరు**



రాయచోటి, జనసముద్రం న్యూస్ అక్టోబరు 15:
బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో రాగల రెండు రోజులపాటు అన్నమయ్య జిల్లాలో ఒక మోస్తరు నుండి భారీ, అతి భారీ వర్షాలుకురుస్తాయన్నవాతావరణ శాఖ సూచనతో... భారీ వర్షాల విపత్తును సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆధునిక సాంకేతికతను వినియోగిస్తు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నారు.
ఇందులో భాగంగా... రాజంపేట డివిజన్ రైల్వే కోడూరు మండలంలో చెరువులు, నదులు, గతంలో వరదలు వర్షాలకు గురైన కాలనీలలో తాజా పరిస్థితిని అంచనా వేయడానికి మంగళవారం డ్రోన్లను వినియోగించడం జరిగింది. జిల్లాలో 14 నుంచి వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో...
కోడూరుకు అత్యధిక వర్ష పాతం సూచన నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితిని తెలుసుకోవడానికి సెట్టిగుంట గ్రామ చెరువు, గుంజనా నది పరిధిలోని ధర్మపురం కాలనీ, ఆంజనేయ కాలనీ, గాండ్ల కాలనీ, నరసరాం పేటలలో డ్రోన్ల ద్వారా సర్వే చేసి పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేయడం జరుగుతోంది. లోతట్టు ప్రాంతాలు, చెరువులు, వాగులు, బ్రిడ్జిల వద్ద నిన్నటికి నేటికి పరిస్థితుల్లో తేడా తెలుసుకోవడానికి డోన్ల యొక్క వీడియో విజువల్స్, ఫోటోలు ఉపయోగపడుతున్నాయి. చెరువు కట్టలు, కాలువ కట్టల పరిరక్షణపై దృష్టి పెట్టడానికిఈడ్రోన్సాంకేతికత ఉపయోగపడుతుంది. వాగులు, కాలువల వద్ద అవసరమైన హెచ్చరిక బోర్డులు పెట్టాలని సూచించడం జరిగింది. వర్ష ప్రభావిత ప్రాంతాలలో ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ,ఆస్తినష్టం లేకుండా ముందస్తుగా హెచ్చరికలు జారీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షితంగా ఉంచేందుకు, అవసరమైన చోట పునరావాస కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లడం జరుగుతోంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి మండలం, డివిజన్ స్థాయిలో కంట్రోల్ రూమ్లు ఏర్పాటు చేయడం జరుగుతోంది. అధికారులు, ప్రభుత్వ విభాగాల సన్నద్ధతపై జేసి ఆదర్శ రాజేంద్రన్ తో కలిసి ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ సమీక్షించడం జరుగుతోంది. వర్షాలు తగ్గేవరకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇప్పటికే ఆదేశాలు జారీ చేసి ఉన్నారు.

**కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్**

భారీ వర్షాలు నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాయచోటి నందలి జిల్లా కలెక్టరేట్ నందు 08561-293006 నెంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఈ కంట్రోల్ రూమ్ లో 24/7 ప్రకారం సిబ్బందిని విధులకు నియమించడం జరిగింది.

# ఏకపక్షంగా ఇందిరమ్మ గ్రామ కమిటీల ఎంపిక.

## -బిఆర్ఎస్ పార్టీ నాయకులు మండిపాటు.

సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండలం,
జనసముద్రం న్యూస్ ప్రతినిధి
15 అక్టోబర్.
ఝరసంగం :- మండల పరిధిలో అన్ని గ్రామాలలో ఇందిరమ్మ గృహ పథకాల కమిటీలు ఏర్పాటు చేసి అర్హులైన లబ్ధిదారులకు పథకాలు పంపిణీ చేయాలని, గ్రామాలలో మండలాలలో కమిటీలు వేస్తున్న సమయంలో ప్రతిపక్షం నాయకులను కలుపుకొని, సమన్వయ కమిటీలు ఏర్పాటు చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశం అన్నారు, ఇట్టి సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ న్యాయంగా కమిటీలు వేసినప్పుడు మాత్రమే అర్హులైన పేదలకు ఇల్లు లేని వారికి యదార్ధంగా వాస్తవంగా వారికి లబ్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు, కమిటీలు కూడా గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి కమిటీలు ఏర్పాటు చేయాలని ఈ విధంగా కమిటీలు వేయని పరిస్థితిలో ఏకపక్ష కమిటీల ద్వారా పేదలకు తీవ్రమైన



అన్యాయం జరుగుతుందని అన్నారు, ఇప్పటి వరకు వేసిన కమిటీలు ఏకపక్ష కమిటీలు కాబట్టి వాటిని వెంటనే రద్దుచేసి నూతనంగా కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు,లేనిపక్షంలో పథకం అందని అర్హులైన పేదలను సమీకరించి మండల కేంద్రంలో ధర్నాలు,రాస్తారోకోలు ఉద్యమ కార్యచరణల నిర్వహిస్తామని అన్నారు.
ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరం




అధ్యక్షులు జగదీశ్వర్, టౌన్ ప్రెసిడెంట్ ఏజెంస్ బాబా, సర్పంచులు పరమేశ్వర్ పాటిల్, కృష్ణ, శ్రీనివాస్, అమర్జిత్, భోజిరెడ్డి, సిద్ధన్న పార్టీ, జగదీశ్వర్, ఉపసర్పంచ్లు మాణిక్యం యాదవ్, శివశంకర్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు రాచన్న పాటిల్, దేవిపుత్ర, సోయల్, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించిన మండల ప్రత్యేక అధికారి శిరీష

మునగాల ప్రతినిధి జనసముద్రం న్యూస్
మండల కార్యాలయం నందు డిప్యూటీ సీఈఓ మేడం అన్ని గ్రామాల స్పెషల్ ఆఫీసర్లకు పంచాయతీ కార్యదర్శులకు ఈరోజు మీటింగ్ తీసుకోవడం జరిగింది మీటింగ్లో భాగంగా డిప్యూటీ సీఈఓ మేడం ఎంపీడీవో ఆకు పాముల గ్రామం నందు గాలికుంటు వ్యాధుల వ్యాక్సినేషన్ను సందర్శించడం జరిగింది మరియు ఎల్ఆర్ఎస్ ప్లాట్స్ పరిశీలన చేయడం జరిగింది మరియు ఐకెపి వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని మేడం చెప్పడం జరిగింది అంతేకాకుండా ఈజీఎస్ విభాగము నందు వచ్చే ఆర్థిక సంవత్సరానికి లేబర్ బడ్జెట్ కనుగుణంగా ప్రతి గ్రామంలో 300% పనుల గుర్తింపు కార్యక్రమం పూర్తి చేయాలని ,అగ్రికల్చర్ హార్టికల్చర్, ఇరిగేషన్ అన్ని డిపార్ట్మెంట్ల ను అనుసంధానం చేసుకొని పనుల గుర్తింపు



నవంబర్ 20వ తేదీ లోపు పూర్తి చేయాలని మేడంగారు చెప్పడం జరిగింది సోషల్ ఆడిట్ ఫైల్స్ నిర్వహణ గురించి గ్రామపంచాయతీ రికార్డులు నిర్వహణ గురించి వచ్చే సంవత్సరానికి నర్సరీ నిర్వహణ ,గురించి డిప్యూటీ సి ఓ మేడం ఎంపీడీవో గారు చెప్పడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో




తాసిల్దారు ఆంజనేయులు ఎంపీడీవో ఏపీఓ శైలజ, ఈ సి కళ్యాణ్ అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ,టిఏలు, ఐకెపి సిసి సత్యం ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొనడం జరిగింది.

# ఇటీవల మరణించిన ముత్తయ్య కు ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 15 జనసముద్రం న్యూస్
సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం గొట్టిపర్తి గ్రామంలో ఇటీవల మరణించిన అందె ముత్తయ్య కు ఆర్థిక సహాయం అందజేస్తూ
తుంగతుర్తి గౌరవ శాసనసభ్యులు మందుల శామ్యూల్ గొట్టిపర్తి అందె ముత్తయ్య మరణ వార్త విని చింతిస్తూ వారి కుటుంబానికి 5000 వేల రూపాయల ఆర్థిక సాయం చేయనైనది అందుబాటులో లేని కారణంగా గ్రామ పెద్దలు తోటి ఈ సాయం అందించనైనది ఈ కార్యక్రమంలో..... గ్రామ శాఖ అధ్యక్షులు చిలకల వెంకన్న తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న (బి ఎన్) గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోతి యాకయ్య జలగం పరశు రాములు జిలకర శ్రీను చింతకుంట్ల శివ సాయి గోపి




మరియుసింగల్ విండో డైరెక్టర్ కేతిరెడ్డి రవీందర్ రెడ్డి హాజరైనారు ఈ సందర్భంగా వారి కుటుంబానికి మనోధైర్యం కల్పించడం జరిగింది

# రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీల్లో రాజోలు విద్యార్థుల ప్రతిభ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 15
మహబూబాబాద్ జిల్లా లో రెండు తెలుగు రాష్ట్రాలలో వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల జిల్లా రాష్ట్ర స్థాయిలో సంరక్షణ గృహ పనులకు గృహిణులకు వేతనం ఇవ్వాల వద్దా అనే అంశంపై వ్యాసరచన పోటీలను ఆ సంస్థ ఫౌండర్ శ్రీ మోహన్ కంద రిటైర్డ్ సిఎస్ ఐఏఎస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది రాష్ట్ర స్థాయిలో ఈ పోటీలను గత నెల 25 న నిర్వహించి ఈ నెల అక్టోబర్ 15 న విజేతలను అతిధులు క్రికెటర్ వివియస్ లక్ష్మణ్ తెలంగాణ పాఠశాల విద్యా డైరెక్టర్ నరసింహా రెడ్డి లచే ప్రకటించగా జడ్పీహెచ్ఎస్ రాజోలు పదవ తరగతి విద్యార్థులుఅయిన బి శివ డి అంగద్ లను రాష్ట్రస్థాయిలో ద్వితీయ విజేతలుగా ప్రకటించారు. ఇందుకుగాను నగదు బహుమతి 30 వేల రూపాయలను విజేతలకు అందజేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి కుమార్, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, గైడ్ టీచర్ కిషన్ ఉపాధ్యాయ బృందం వెంకటరెడ్డి దామోదర్ మోహన్ బీకు, సురేష్, రవికుమార్ రాజేశ్వరి కాశీనాథ్ వసంత సతీష్, కిరణ్, భవాని, ప్రభాకర్ ప్రకాష్ తోటి విద్యార్థిని విద్యార్థులు గ్రామ పెద్దలు అభినందించారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పెరుమాండ్ల రాహుల్ గౌడ్ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మురళి నాయక్

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ అక్టోబర్ 15
మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అయినటినటువంటి పెరుమాండ్ల రాహుల్ గౌడ్ (25) మనస్థాపానికి గురై హైదరాబాదు లో తను ఉన్నటి కిరాయి గది లో ఉరి వేసుకొని మరణించాడు వారి పార్థీవ దేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్ అందరూ వారి యొక్క కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ అన్నివేళలా కాంగ్రెస్ ప్రభుత్వం వారి యొక్క కుటుంబానికి అండదండగా నిలుస్తుంది అన్నారు కుటుంబ సభ్యులు ఎవ్వరు అధైర్యపడవద్దని బరోసా నిచ్చారు



ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గ్రామ సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు పార్టీ శ్రేణులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# చైర్మన్ కేడం లింగమూర్తిని సన్మానించిన గుంటి ఎల్లయ్య...

## శాలువాలు కప్పి శుభాకాంక్షలు..

చిగురుమామిడి జనసముద్ర న్యూస్ అక్టోబర్ 15:
సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియామకం అయిన హుస్నాబాద్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,పిసిసి కార్యవర్గ సభ్యులు కేడం లింగమూర్తిని చిగురుమామిడి మండలం రామంచ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుంటి ఎల్లయ్య మంగళవారం హుస్నాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుంటి ఎల్లయ్య మాట్లాడుతూ



కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం హుస్నాబాద్ నియోజకవర్గంలో అహర్నిశలు కృషి చేసిన కేడం లింగమూర్తిని గుర్తించి సిద్దిపేట జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ గా నియమించడం పట్ల రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎల్లయ్య ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీలో కష్టపడి,క్రమశిక్షణతో పని చేసిన కార్యకర్తలకు,నాయకులకు గుర్తింపు ఉంటుందని ఎల్లయ్య పేర్కొన్నారు.కేడం లింగమూర్తితో పాటు పార్టీ సీనియర్ నాయకులు చిత్తారి రవీందర్ ను,ఎండి హసన్ ను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించినట్లు ఎల్లయ్య చెప్పారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

## 14 రాష్ట్రలో సంఘటిత, అసంఘటి రంగాలో పని చేస్తున్న టియుసిఐలో ఐ ఎఫ్ టి యు విలీనం

ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 15,



ఈనెల 20వ హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు-ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐలో ఐ ఎఫ్ టి యు విలీనం సభ జయప్రదం చేయాలని నిర్మల్ జిల్లా కేంద్రంలో, ఇఫ్టు ఆధ్వర్యంలో మంగళవారం వాల్ పోస్టర్లు విడుదల చేశారు.

ఈ సందర్భంగా, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి కే రాజన్న మాట్లాడుతూ టి యు సి ఐ లో ఐ ఎఫ్ టి యు ఈనెల 20వ విలీనం సభ నిర్వహిస్తున్నామని, కార్మికులు పాల్గొవాలని జయప్రదం చేయాలని కోరారు. 1978 సంవత్సరంలో ఉమ్మడి రాష్టంలో ఐఎఫ్టియు ఏర్పడింది. నాటి నుండి నేటి వరకు ఐఎఫ్టియు అనుబంధంగా ఉన్న వివిధ కార్మిక సంఘాలను నిర్మాణం చేస్తున్నాము. 26 రంగాల కార్మికుల చట్టబద్ధ యూనియనన్లు అనుబంధం చేశారు. లక్ష మంది కార్మికులకు సభ్యత్వని ఇచ్చారు. రాష్టంలో బలమైన కార్మిక ఉద్యమాని బీడీ, భవన, ఆటో, మోటార్, కేజీబీవీ, హమాలీ, మిల్ గోదాం వర్కర్స్, జీపీ తదితర రంగాలలో నిర్మించే కృషి సాగుతున్న నేపథ్యంలో ఐఎఫ్టియు ఏర్పాటు నాటి దేశ, వ్యవస్థ స్వభావం, రాజకీయ దృక్పథంపై అంతర్గతంగా చర్చ సాగుతున్నది. మారుతున్న కలమన పరిస్థితులను అన్వయిచుకోవడం ద్వారా పెట్టుబాడీదారి వర్గాల దోపిడీపై పోరాటాలు చేయవాల్సి ఉన్నది. శాస్త్రీయమైన రాజకీయ లక్షలను ఏర్పర్చుకోవాల్సియున్నది. దేశ వ్యాపిత కార్మిక సంఘ నిర్మాణానికి ఐఎఫ్టియు పరితపించింది. నిర్దేశించుకున్నా లక్ష్యలతో దేశ వ్యాపిత కార్మిక సంఘం కోసం అన్వేశించింది. తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, బెంగాల్, బీహార్, ఢిల్లీ, పంజాబ్, తదితర 14 రాష్ట్రలలో సంఘటిత అసంఘాటీత రంగాలలో పని చేస్తున్న టియుసిఐ నాయకత్వంతో గత సంవత్సర కాలంగా అనేక దాపాలుగా చర్చించి ఉమ్మడి ప్రణాళికను అమోధించింది. దేశ వ్యాపిత నిర్మానాంకై ఐఎఫ్టియు ను టియుసిఐలోవిలీనంకావడం కోసం పునుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు శ్యామ్ రావు, రవి రాజ, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాను ఉక్కు పాదంతో అణిచివేస్తాం బోనకల్ ఎస్ఐ కడగండ్ల మధుబాబు

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా,
జనసముద్రం న్యూస్, అక్టోబర్ 15 :



ఎవరైనా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తూ పట్టుబడితే కట్టిన చర్యలు తీసుకుంటామని ప్రెస్ మీట్ లో బోనకల్ ఎస్ఐ కడగండ్ల మధుబాబు స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు అన్నారు. ఇసుక రవాణాను పూర్తిగా నిషేధించిన్నట్లు ఆయన తెలిపారు. ఎవరైనా ఇసుకతో పట్టుబడితే కేసు నమోదు చేసి, వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## డీఎస్సీలో ఉద్యోగం సాధించిన సుస్మితకు సన్మానం చేసిన పోనకల్ గౌడ సంఘ నాయకులు

### మంచిర్యాల జిల్లా స్కూల్ అసిస్టెంట్ గా మూడో ర్యాంక్ సాధించిన సల్ల సుస్మిత



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 15

జన్నారం:-జన్నారం మండలంలోని పొనకల్ గౌడ సంఘానికి చెందిన సల్ల సుష్మిత డీఎస్సీలో ఉద్యోగం సాధించారు. మంగళవారం మంచిర్యాల జిల్లాలోని స్కూల్ అసిస్టెంట్ గా మూడో ర్యాంక్ సాధించినందుకు పోనకల్ గౌడ సంఘం నాయకుల ఆధ్వర్యంలో జన్నారం మండలం గ్రామానికి చెందిన గౌడ కులస్తుల సల్లా శంకర్ గౌడ్ లావణ్య దంపతుల కూతురు ఉద్యోగం సంపాదించిన సందర్భంగా సుస్మితాను ఘనంగా సన్మానం చేశారు.

ఈ కార్యక్రమంలో పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు పొడిటి సతీష్ గౌడ్, జన్నారం మండల గౌడ సంఘం అధ్యక్షుడు మూల భాస్కర్ గౌడ్, మోకు దెబ్బ రాష్ట్ర నాయకులు బాలసాని శ్రీనివాస్ గౌడ్, ఓల్లాల నర్సా గౌడ్, మండల నాయకులు ఎరుకల రమేష్ గౌడ్, గొల్లపల్లి రమేష్ గౌడ్, ఓల్లాల వెంకటేష్ గౌడ్, గర్రెపల్లి శంకర్ గౌడ్ ఎనుగంటి కిరణ్ కుమార్ గౌడ్, కొండ శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నరిశెట్టి కళ్యాణ మండపం లో ఘనంగా జరిగిన ఎస్ కే.జానీ భాషా పుట్టినరోజు వేడుక

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 15,
పల్నాడు జిల్లా, మాచర్ల.



పట్టణంలోని నరిశెట్టి కళ్యాణ మండపం లో పదో వార్డు 63వబూత్ఇంచార్జ్ఎస్ కే.జానీ భాషా జన్మదిన వేడుకలు 14.10.2024 అనగా మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి మరియు ఉమ్మడి కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల ఎన్డీయే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ , మాచర్ల టౌన్ అధ్యక్షుడు కొమెర దుర్గారావు , యువ నాయకులు కంభంపాటి అనిల్ కుమార్ , ముస్లిం మైనార్టీ నాయకులు అన్వర్ భాషా , షేక్ కాజా బాయ్ ,యెనుముల కేశవరెడ్డి , పట్టణ బూత్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జ్ లు , క్లస్టర్లు ,వార్డు సభ్యులు, యూత్ ప్రెసిడెంట్ పత్తిపాటి నాగేంద్ర, చల్లా హనుమంతు, చల్లా హరి, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు , మహిళా నాయకురాలు వేముల మంగమ్మ , దాచేపల్లి సైదులు, చల్లా బాల ఆంజనేయులు,అమర్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా APJ అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

రాజంపేట పట్టణం/పార్లమెంట్ జనసముద్రం న్యూస్
అక్టోబరు,15క్యాంపు కార్యాలయం.రాజంపేట



నేడు స్వర్గీయ మాజీ రాష్ట్రపతి వర్యులు,భారత రక్షణ వ్యవస్థ అను శక్తిని జోడించిన మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి జయంతి సందర్భంగా తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు గారు ఆదేశానుసారం పార్లమెంటు క్యాంప్ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ నాయకులు వారి చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు ఈ దేశానికి అందించిన సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలోరాజంపేట పట్టణ అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, రాజంపేట పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు,రాజంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మండెం అబుబకర్ రాజంపేట మున్సిపల్ కౌన్సిలర్ రాజేష్, మాజీ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ డైరెక్టర్ గుల్జార్ భాష, సర్పంచ్ కోటయ్య నాయుడు, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు వీరు సాహెబ్, రాజంపేట మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీం బాషా, రాజంపేట పట్టణ అధ్యక్షుడు మేడ ముని బాలకృష్ణ, పార్లమెంటు తెలుగు యువత అధికార ప్రతినిధి జలదాభి పాండురాజు, తెలుగు యువత మాజీ అధ్యక్షుడు మేడకొండు రవికుమార్ నాయుడు, తెలుగు యువత నాయకుడు తులసి నాగేంద్ర, రాజంపేట ఎస్సీ సెల్ నాయకుడు రామ్మోహన్, రాజంపేట తెలుగు యువత నాయకుడు ఎన్టీఆర్ కాలనీ హరికృష్ణ, డాక్టర్ ఎన్ రామారావు మరియు రవీంద్ర నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దసరా మెగా క్రికెట్ టోర్నమెంట్ విజేతగా బయ్యారం టీం - రన్నర్స్ గా నిలిచిన పినపాక టీం

జనసముద్రం న్యూస్, పినపాక, అక్టోబర్ 15.





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,పినపాక మండలంలోని గోపాలరావు పేట గ్రామంలో నిర్వహించిన ఆరు మండలాల స్థాయి దసరా క్రికెట్ మెగా టోర్నమెంట్ మంగళవారం తో ఘనంగా ముగిశాయి. ఈ టోర్నీలో 50 జట్లు పాల్గొన్నాయి. తుది పోరులో బయ్యారం టీం వర్సెస్ పినపాక జట్లు ఫైనల్లో నిలిచాయి. మధ్యాహ్నం 3 గంటలకు కొనసాగిన ఫైనల్ మ్యాచ్ లో విజేతగా బయ్యారం వారు నిలిచారు. విజేతకు30,000/-, రెండో స్థానంలో పినపాక టీం కి ద్వితీయ బహుమతి 15,000/- ఈ రెండు బహుమతులను పోలోజు రామయ్య జ్ఞాపకార్థంగా వారి కుమారులు పివీ చారి , మనువల్లు శ్యాంప్రసాద్ ప్రధానం చేశారు. మూడోవ బహుమతిని 10,000/-ంషీల్డ్ బండారి శ్యాంప్రసాద్ తండ్రి బండారు సమ్మయ్య అందించారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డను టోర్నీలో ఉత్తమ ఆట ప్రదర్శించిన గోపాలరావుపేట జట్టు ప్లేయర్ ఆల్ రౌండర్ కూనారపు రామ్ కిషోర్ కి చందా కాంతారావు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు 3000/- అందించారు. ఈ టోర్ని కి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పీవీ చారి గారు మాట్లాడుతూ గెలుపు ఓటములు అనేది సహజమని అన్నారు. జీవితం అనేది క్రికెట్ లాంటిది అని గెలుపు ఓటములనేది జీవితంలో కూడా ఎదురవుతాయి అన్నారు.

టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ తుది పోరు వీక్షించుటకు విచ్చేసిన క్రీడాకారులకు అభిమానులకు చక్కటి రుచికరమైన భోజనం అందించిన శ్రీ చైతన్య స్కూల్స్ డైరెక్టర్ బొలిశెట్టి కృష్ణకి ధన్యవాదాలు తెలిపారు.

ఈ టోర్ని కి సహకరించిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు,గ్రామపెద్దలందరికి కూడా ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూరా నరసింహారావు,కూనరపు సత్యనారాయణ, బండారు సమ్మయ్య, బొలిశెట్టి ప్రభాకర్పినపాకమాజీ సర్పంచ్గొగ్గలనాగేశ్వరావు, కటకం గణేష్,ఊడుగుల రామచంద్రు,కూనారపురాము,ఊడుగుల ఐలయ్య, కొంపెల్లినాగేశ్వరరావు,పోలిశెట్టిసత్తిబాబు,తదితరులు పాల్గొన్నారు.

## :ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే లక్ష్యంగా. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నిరంతరం కష్టపడుతున్నారు:మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు

జనసముద్రం న్యూస్
గుడివాడ ప్రతినిధి. అక్టోబర్.15.





**గుడివాడ రూరల్ మండలంలో పల్లె పండగలో పాల్గొన్న కూటమినేతలు..**

**20 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన...కూటమినేతలు**

**ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నూరు శాతం పరిష్కరించడమే లక్ష్యంగా..ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నిరంతరం కష్టపడుతున్నారని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు అన్నారు.**

**గుడివాడ రూరల్ మండలం దింటకూరు,నూజెల్ల గ్రామాల్లో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో కూటమి నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే రావి పాల్గొన్నారు.**

ఈ సందర్భంగా 20 లక్షల నిధులతో సిసి రోడ్ల నిర్మాణ పనులకు......కూటమి నేతలతో కలిసి రావి భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు.

గ్రామాల్లో జరిగిన పల్లె పండుగ సభల్లో రావి మాట్లాడుతూ ఐదేళ్ల పాటు రాక్షస పాలన చూసిన ప్రజలు..నేడు కూటమి ప్రభుత్వ ప్రజాపాలన చూస్తున్నారాన్నారు.ప్రజలకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అందుబాటులో ఉంటూ...వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కష్టపడు తున్నారనీ పేర్కొన్నారు. రాబోవు ఐదేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలను పరిష్కరించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే రాము పని చేస్తున్నారనీ.ముఖ్యంగా ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం..రోడ్ల అభివృద్ధిపై దృష్టి పెట్టామని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్రంలో కుప్ప కూలిన వ్యవస్థలను గాడిలో పెడుతూ. రాష్ట్రఅభివృద్ధికిసీఎంచంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిరంతరం పనిచేస్తున్నారని కూటమి పార్టీల నాయకులు పేర్కొన్నారు.

పల్లెపండగ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ , బిజెపి ఇంచార్జ్ దావులూరి సురేంద్రబాబు, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, జానసేన అధ్యక్షుడు ఇంటూరి గజేంద్ర, ఎండిఓ విష్ణు ప్రసాద్ ,టీడీపి గోర్జి సత్యనారాయణ, కొడాలిరామరాజు,వీరవరపువంశీ,డి.ఈరావి,ఏ.ఈ.స ూరిబాబు,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరావు, దింటకుర్రు గ్రామ టిడిపి నాయకులు మెండం వీర్రాజు,పోనుకుమాటివిజయ్,మేడేపల్లివెంకటేశ్వరరావు,ఆకునూరు స్వామి, నుజేళ్ల టిడిపి నాయకులు గోగులమూడి నాగరాజు, కొదమల జాకబ్ ,రేమల్లి విన్ను ,పొట్లూరి రాధాకృష్ణ,సుభాని,సింగవరపు సుబ్బారావు, మండల పరిధిలోని టిడిపి, జనసేన పార్టీల శ్రేణులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



## 14 రాష్ట్రాలో సంఘటిత, అసంఘటి రంగాలో పని చేస్తున్న టియుసిఐలో ఐ ఎఫ్ టి యు విలీనం



ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్ అక్టోబర్ 15,

ఈనెల 20వ హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు-ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐలో ఐ ఎఫ్ టి యు విలీనం సభ జయప్రదం చేయాలని నిర్మల్ జిల్లా కేంద్రంలో, ఇఫ్టు ఆధ్వర్యంలో మంగళవారం వాల్ పోస్టర్లు విడుదల చేశారు.

ఈ సందర్భంగా, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి కే రాజన్న మాట్లాడుతూ టి యు సి ఐ లో ఐ ఎఫ్ టి యు ఈనెల 20వ విలీనం సభ నిర్వహిస్తున్నామని, కార్మికులు పాల్గొవాలని జయప్రదం చేయాలని కోరారు. 1978 సంవత్సరంలో ఉమ్మడి రాష్టంలో ఐఎఫ్టియు ఏర్పడింది. నాటి నుండి నేటి వరకు ఐఎఫ్టియు అనుబంధంగా ఉన్న వివిధ కార్మిక సంఘాలను నిర్మాణం చేస్తున్నాము. 26 రంగాల కార్మికుల చట్టబద్ధ యూనియనన్లు అనుబంధం చేశారు. లక్ష మంది కార్మికులకు సభ్యత్వని ఇచ్చారు. రాష్టంలో బలమైన కార్మిక ఉద్యమాని బీడీ, భవన, ఆటో, మోటార్, కేజీబీవీ, హమాలీ, మిల్ గోదాం వర్కర్స్, జీపీ తదితర రంగాలలో నిర్మించే కృషి సాగుతున్న నేపథ్యంలో ఐఎఫ్టియు ఏర్పాటు నాటి దేశ, వ్యవస్థ స్వభావం, రాజకీయ దృక్పథంపై అంతర్గతంగా చర్చ సాగుతున్నది. మారుతున్న కలమన పరిస్థితులను అన్వయిచుకోవడం ద్వారా పెట్టుబాడీదారి వర్గాల దోపిడీపై పోరాటాలు చేయవాల్సి ఉన్నది. శాస్త్రీయమైన రాజకీయ లక్షలను ఏర్పర్చుకోవాల్సియున్నది. దేశ వ్యాపిత కార్మిక సంఘ నిర్మాణానికి ఐఎఫ్టియు పరితపించింది. నిర్దేశించుకున్నా లక్ష్యలతో దేశ వ్యాపిత కార్మిక సంఘం కోసం అన్వేశించింది. తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్, బెంగాల్, బీహార్, ఢిల్లీ, పంజాబ్, తదితర 14 రాష్ట్రలలో సంఘటిత అసంఘాటీత రంగాలలో పని చేస్తున్న టియుసిఐ నాయకత్వంతో గత సంవత్సర కాలంగా అనేక దాపాలుగా చర్చించి ఉమ్మడి ప్రణాళికను అమోధించింది. దేశ వ్యాపిత నిర్మానాంకై ఐఎఫ్టియు ను టియుసిఐలోవిలీనంకావడం కోసం పునుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు శ్యామ్ రావు, రవి రాజ, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాను ఉక్కు పాదంతో అణిచివేస్తాం బోనకల్ ఎస్ఐ కడగండ్ల మధుబాబు

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా,
జనసముద్రం న్యూస్, అక్టోబర్ 15 :

ఎవరైనా అక్రమంగా ఇసుకను రవాణా చేస్తూ పట్టుబడితే కట్టిన చర్యలు తీసుకుంటామని ప్రెస్ మీట్ లో బోనకల్ ఎస్ఐ కడగండ్ల మధుబాబు స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు అన్నారు. ఇసుక రవాణాను పూర్తిగా నిషేధించిన్నట్లు ఆయన తెలిపారు. ఎవరైనా ఇసుకతో పట్టుబడితే కేసు నమోదు చేసి, వాహనాన్ని సీజ్ చేస్తామని హెచ్చరించారు.



## డీఎస్సీలో ఉద్యోగం సాధించిన సుస్మితకు సన్మానం చేసిన పోనకల్ గౌడ సంఘ నాయకులు

### మంచిర్యాల జిల్లా స్కూల్ అసిస్టెంట్ గా మూడో ర్యాంక్ సాధించిన సల్ల సుస్మిత



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ అక్టోబర్ 15
జన్నారం:-జన్నారం మండలంలోని పొనకల్ గౌడ సంఘానికి చెందిన సల్ల సుష్మిత డీఎస్సీలో ఉద్యోగం సాధించారు. మంగళవారం మంచిర్యాల జిల్లాలోని స్కూల్ అసిస్టెంట్ గా మూడో ర్యాంక్ సాధించినందుకు పోనకల్ గౌడ సంఘం నాయకుల ఆధ్వర్యంలో జన్నారం మండలం గ్రామానికి చెందిన గౌడ కులస్తుల సల్లా శంకర్ గౌడ్ లావణ్య దంపతుల కూతురు ఉద్యోగం సంపాదించిన సందర్భంగా సుస్మితాను ఘనంగా సన్మానం చేశారు.

ఈ కార్యక్రమంలో పట్టణ గౌడ సంఘం అధ్యక్షుడు పొడిటి సతీష్ గౌడ్, జన్నారం మండల గౌడ సంఘం అధ్యక్షుడు మూల భాస్కర్ గౌడ్, మోకు దెబ్బ రాష్ట్ర నాయకులు బాలసాని శ్రీనివాస్ గౌడ్, ఓల్లాల నర్సా గౌడ్, మండల నాయకులు ఎరుకల రమేష్ గౌడ్, గొల్లపల్లి రమేష్ గౌడ్, ఓల్లాల వెంకటేష్ గౌడ్, గర్రెపల్లి శంకర్ గౌడ్ ఎనుగంటి కిరణ్ కుమార్ గౌడ్, కొండ శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నరిశెట్టి కళ్యాణ మండపం లో ఘనంగా జరిగిన ఎస్ కే.జానీ భాషా పుట్టినరోజు వేడుక

జనసముద్రంన్యూస్, అక్టోబర్ 15,
పల్నాడు జిల్లా, మాచర్ల.

పట్టణంలోని నరిశెట్టి కళ్యాణ మండపం లో పదో వార్డు 63వబూత్ఇంచార్జ్ఎస్ కే.జానీ భాషా జన్మదిన వేడుకలు 14.10.2024 అనగా మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి మరియు ఉమ్మడి కృష్ణా, గుంటూరు, బాపట్ల జిల్లాల ఎన్డీయే కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ , మాచర్ల టౌన్ అధ్యక్షుడు కొమెర దుర్గారావు , యువ నాయకులు కంభంపాటి అనిల్ కుమార్ , ముస్లిం మైనార్టీ నాయకులు అన్వర్ భాషా , షేక్ కాజా బాయ్ ,యెనుముల కేశవరెడ్డి , పట్టణ బూత్ ఇన్చార్జులు,



యూనిట్ ఇన్చార్జ్ లు , క్లస్టర్లు ,వార్డు సభ్యులు, యూత్ ప్రెసిడెంట్ పత్తిపాటి నాగేంద్ర, చల్లా హనుమంతు, చల్లా హరి, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు , మహిళా నాయకురాలు వేముల మంగమ్మ , దాచేపల్లి సైదులు, చల్లా బాల ఆంజనేయులు,అమర్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా APJ అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

రాజంపేట పట్టణం/పార్లమెంట్ జనసముద్రం న్యూస్
అక్టోబరు,15క్యాంపు కార్యాలయం.రాజంపేట

నేడు స్వర్గీయ మాజీ రాష్ట్రపతి వర్యులు,భారత రక్షణ వ్యవస్థ అను శక్తిని జోడించిన మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి జయంతి సందర్భంగా తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు గారు ఆదేశానుసారం పార్లమెంటు క్యాంప్ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీ నాయకులు వారి చిత్రపటానికి పూలమాల అర్పించి నివాళు లర్పించారు. ఈసందర్భంగా వారు ఈ దేశానికి అందించిన సేవలను కొనియాడారు.



ఈ కార్యక్రమంలోరాజంపేట పట్టణ అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, రాజంపేట పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు,రాజంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మండెం అబుబకర్ రాజంపేట మున్సిపల్ కౌన్సిలర్ రాజేష్, మాజీ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ డైరెక్టర్ గుల్జార్ భాష, సర్పంచ్ కోటయ్య నాయుడు, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షుడు వీరు సాహెబ్, రాజంపేట మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి కరీం బాషా, రాజంపేట పట్టణ అధ్యక్షుడు మేడ ముని బాలకృష్ణ, పార్లమెంటు తెలుగు యువత అధికార ప్రతినిధి జలదాభి పాండురాజు, తెలుగు యువత మాజీ అధ్యక్షుడు మేడకొండు రవికుమార్ నాయుడు, తెలుగు యువత నాయకుడు తులసి నాగేంద్ర, రాజంపేట ఎస్సీ సెల్ నాయకుడు రామ్మోహన్, రాజంపేట తెలుగు యువత నాయకుడు ఎన్టీఆర్ కాలనీ హరికృష్ణ, డాక్టర్ ఎన్ రామారావు మరియు రవీంద్ర నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దసరా మెగా క్రికెట్ టోర్నమెంట్ విజేతగా బయ్యారం టీం - రన్నర్స్ గా నిలిచిన పినపాక టీం

జనసముద్రం న్యూస్, పినపాక, అక్టోబర్ 15.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,పినపాక మండలంలోని గోపాలరావు పేట గ్రామంలో నిర్వహించిన ఆరు మండలాల స్థాయి దసరా క్రికెట్ మెగా టోర్నమెంట్ మంగళవారం తో ఘనంగా ముగిశాయి. ఈ టోర్నీలో 50 జట్లు పాల్గొన్నాయి. తుది పోరులో బయ్యారం టీం వర్సెస్ పినపాక జట్లు ఫైనల్లో నిలిచాయి. మధ్యాహ్నం 3 గంటలకు కొనసాగిన ఫైనల్ మ్యాచ్ లో విజేతగా బయ్యారం వారు నిలిచారు. విజేతకు30,000/-, రెండో స్థానంలో పినపాక టీం కి ద్వితీయ బహుమతి 15,000/- ఈ రెండు బహుమతులను పోలోజు రామయ్య జ్ఞాపకార్థంగా వారి కుమారులు పివీ చారి , మనువల్లు శ్యాంప్రసాద్ ప్రధానం చేశారు. మూడోవ బహుమతిని 10,000/-ంషీల్డ్ బండారి శ్యాంప్రసాద్ తండ్రి బండారు సమ్మయ్య అందించారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డను టోర్నీలో ఉత్తమ ఆట ప్రదర్శించిన గోపాలరావుపేట జట్టు ప్లేయర్ ఆల్ రౌండర్ కూనారపు రామ్ కిషోర్ కి చందా





కాంతారావు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డు 3000/- అందించారు. ఈ టోర్ని కి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పీవీ చారి గారు మాట్లాడుతూ గెలుపు ఓటములు అనేది సహజమని అన్నారు. జీవితం అనేది క్రికెట్ లాంటిది అని గెలుపు ఓటములనేది జీవితంలో కూడా ఎదురవుతాయి అన్నారు.
టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ తుది పోరు వీక్షించుటకు విచ్చేసిన క్రీడాకారులకు అభిమానులకు చక్కటి రుచికరమైన భోజనం అందించిన శ్రీ చైతన్య స్కూల్స్ డైరెక్టర్ బొలిశెట్టి కృష్ణకి ధన్యవాదాలు తెలిపారు.
ఈ టోర్ని కి సహకరించిన అధికారులకు,
ప్రజాప్రతినిధులకు,గ్రామపెద్దలందరికి కూడా ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూరా నరసింహారావు,కూనరపు సత్యనారాయణ, బందారు సమ్మయ్య, బొలిశెట్టి ప్రభాకర్పినపాకమాజీ సర్పంచ్గొగ్గలనాగేశ్వరావు, కటకం గణేష్,ఊడుగుల రామచంద్రు,కూనారపురాము,ఊడుగుల ఐలయ్య, కొంపెల్లినాగేశ్వరరావు,పోలిశెట్టిసత్తిబాబు,తదితరులు పాల్గొన్నారు.

## :ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే లక్ష్యంగా. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నిరంతరం కష్టపడుతున్నారు:మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు

జనసముద్రం న్యూస్
గుడివాడ ప్రతినిధి. అక్టోబర్.15.

**గుడివాడ రూరల్ మండలంలో పల్లె పండగలో పాల్గొన్న కూటమినేతలు..**
**20 లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన...కూటమినేతలు**
**ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నూరు శాతం పరిష్కరించడమే లక్ష్యంగా..ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నిరంతరం కష్టపడుతున్నారని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు అన్నారు.**
**గుడివాడ రూరల్ మండలం దింటకూరు,నూజెల్ల గ్రామాల్లో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమంలో కూటమి నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే రావి పాల్గొన్నారు.**

ఈ సందర్భంగా 20 లక్షల నిధులతో సిసి రోడ్ల నిర్మాణ పనులకు......కూటమి నేతలతో కలిసి రావి భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు.
గ్రామాల్లో జరిగిన పల్లె పండుగ సభల్లో రావి మాట్లాడుతూ ఐదేళ్ల పాటు రాక్షస పాలన చూసిన ప్రజలు..నేడు కూటమి ప్రభుత్వ ప్రజాపాలన చూస్తున్నారాన్నారు. ప్రజలకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అందుబాటులో ఉంటూ...వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కష్టపడు తున్నారనీ పేర్కొన్నారు.





రాబోవు ఐదేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలను పరిష్కరించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే రాము పని చేస్తున్నారనీ. ముఖ్యంగా ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం..రోడ్ల అభివృద్ధిపై దృష్టి పెట్టామని ఆయన పేర్కొన్నారు.
రాష్ట్రంలో కుప్ప కూలిన వ్యవస్థలను గాడిలో పెడుతూ. రాష్ట్రఅభివృద్ధికిసీఎంచంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిరంతరం పనిచేస్తున్నారని కూటమి పార్టీల నాయకులు పేర్కొన్నారు.
పల్లెపండగ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ , బిజెపి ఇంచార్జ్ దావులూరి సురేంద్రబాబు, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళి, జానసేన అధ్యక్షుడు ఇంటూరి గజేంద్ర, ఎండిఓ విష్ణు ప్రసాద్ ,టీడీపి గోర్జి సత్యనారాయణ, కొడాలిరామరాజు,వీరవరపువంశీ,డిఈరావి,ఏఈ.స రారిబాబు,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరావు, దింటకుర్రు గ్రామ టిడిపి నాయకులు మెండం వీర్రాజు,పోనుకుమాటివిజయ్,మేడేపల్లివెంకటేశ్వరరావు,ఆకునూరు స్వామి, నుజేళ్ల టిడిపి నాయకులు గోగులమూడి నాగరాజు, కొదమల జాకబ్ ,రేమల్లి విన్ను ,పొట్లూరి రాధాకృష్ణ,సుభాని,సింగవరపు సుబ్బారావు, మండల పరిధిలోని టిడిపి, జనసేన పార్టీల శ్రేణులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.



# రవితేజ ఫ్యామిలీ నుంచి మరో హీరో..

మాస్ మహారాజా రవితేజ ఫ్యామిలీ నుంచి మరో హీరో టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నారు. ఆయన తమ్ముడు రఘు తనయుడు మాధవ్ హీరోగా నటిస్తున్న మొదటి చిత్రం 'మిస్టర్ ఇడియట్'. ఈ చిత్రంలో సిమ్రాన్ శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. గౌరీ రోణంకి డైరెక్షన్‌లో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. జేజేఆర్ ఎంటర్ టైన్ మెంట్స్ ఎల్ఎల్ పీ పతాకంపై రవిచంద్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ కార్యక్రమంలో హనుమాన్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ పాల్గొన్నారు.డైరెక్టర్ ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ..' రవితేజ ఇండస్ట్రీలో నాలాంటి వారిని ఎంతోమందిని సపోర్ట్ చేశారు. ఈ ఫంక్షన్‌కు పిలిచినప్పుడు మాధవ్‌కు సపోర్ట్ చేయడం నా బాధ్యతగా భావించి వచ్చా. టైటిల్ మిస్టర్ ఇడియట్ అని చెప్పగానే నాకు ఇడియట్ సినిమా చూసిన రోజులు గుర్తొచ్చాయి. నేను కూడా చంటిగాడిలా ఫీలయ్యేవాడిని. ఆ సినిమాలో హీరోయిజం కొత్త ట్రెండ్ క్రియేట్ చేసింది. రవితేజ స్థాయికి మాధవ్ చేరుకోవాలని కోరుకుంటున్నా. మిస్టర్ ఇడియట్ టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా' అని అన్నారు.



## టాలీవుడ్ హీరోయిన్‌కు గ్లామన్ మిసెస్ ఇండియా-2024 అవార్డు


టీవీ యాంకరింగ్ చేసి, నిన్ను చూస్తూ సినిమాతో హీరోయిన్‌గా ప్రేక్షకుల ముందుకొచ్చిన నటి హేమలత రెడ్డి. తాజాగా గ్లామన్ మిసెస్ ఇండియా 2024 అవార్డు –బెస్ట్ టాలెంట్– బెస్ట్ ఫోటోజెనిక్ ఉప శీర్షికల మీద అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో గ్రాండ్ సెలబ్రేషన్స్ జరుపుకున్నారు. ఈ సందర్భంగా హీరోయిన్ హేమలత రెడ్డి మాట్లాడుతూ ..' నేను ఎప్పటి నుండో ఇండస్ట్రీలో ఉన్నా. జెమిని టీవీ లో ఒక యాంకర్‌గా మొదలుపెట్టి సీరియల్స్ చేశాను. ఆ తరువాత ప్రొడ్యూసర్ కావాలనుకుని ఒక సినిమా తీశా. కోవిడ్ టైంలో ఫ్యాషన్ సైడ్ ట్రై చేశా. మలేషియా కాంపిటీషన్‌లో గెలిచాను. మన మాతృ భాష తెలుగులోనే నేను అక్కడ ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చా. అటు నటన.. అలాగే ఇటు గ్లామర్ రెండు కష్టమైన పనులే. ఆడవారు గ్లామర్ మాత్రమే కాదు.. ప్రతి రంగంలో ముందుండాలి. ఆఫర్ వాస్తే ఎలాంటి రోల్స్ అయిన చేస్తా.' అని అన్నారు.





## శారీలో శ్రద్ధాశ్రీనాథ్ మెరుపులు..

నందమూరి బాలకృష్ణ కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా ప్రాజెక్ట్ ఎన్‌బీకే 109 దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీ టైటిల్‌ను దసరా కానుకగా ప్రకటించబోతున్నారని ఇప్పటికే ఓ వార్త నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ , ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశి, సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్ధాశ్రీనాథ్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నా. తాజాగా శ్రద్ధాశ్రీనాథ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ స్పెషల్ లుక్ విడుదల చేశారు. ఎరుపు రంగు స్లీవ్‌లెస్ టాప్ మ్యాచింగ్ శారీలో ధగ ధగ మెరిసిపోతున్న స్టిల్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఇంతకీ ఈ భామ ఎన్‌బీకే 109లో ఎలాంటి పాత్రలో కనిపించబోతున్నది సస్పెన్స్ నెలకొంది. ఇప్పటికే షేర్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో మాన్‌స్టర్‌గా కనిపిస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు. ఈ మూవీ గ్లింప్స్‌లో దేవుడు చాలా మంచోడయ్యా.. దుర్మార్గులకు కూడా వరాలిస్తాడు. వీళ్ల అంతు చూడాలంటే కావాల్సింది. జాలి, దయ కరుణ ఇలాంటి పదాలకు అర్థమే తెలియని అసురుడు అంటూ సాగుతున్న డైలాగ్స్ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి. ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు. మాస్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఎన్‌బీకే 109లో ఊర్వశి రౌటేలా పోలీసాఫీసర్‌గా కనిపించబోతున్నట్టు ఇన్‌సైడ్ టాక్. ఈ చిత్రంలో కలర్ ఫొటో ఫేం చాందినీ చౌదరి కీ రోల్ పోషిస్తోంది.



## బాహుబలి మేకర్స్‌తో వన్స్‌మోర్ అంటోన్న రానా..!

**టా**లీవుడ్ యాక్టర్ రానా దగ్గుబాటి ప్రస్తుతం తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ నటిస్తోన్న వెట్టైయాన్‌లో కీలక పాత్ర పోషిస్తున్నాడని తెలిసిందే. ఈ చిత్రం వరల్డ్ వైడ్‌గా అక్టోబర్ 10న గ్రాండ్‌గా విడుదల కానుంది. అంతేకాదు ఇటీవలే రానా సమర్పణలో 35 చిన్న కథ కాదు సినిమా కూడా ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఇదిలా ఉంటే నటుడిగా రానా క్రేజీ ప్రాజెక్ట్‌కు సంతకం చేశాడన్న వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. తాజా టాక్ ప్రకారం బాహుబలి ఫ్రాంఛైజీ మేకర్స్‌తో మరో ప్రాజెక్ట్ చేయబోతున్నట్టు ఇన్‌సైడ్ టాక్. సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ చిత్రంలో రానా ఘోస్ట్‌గా కనిపించబోతున్నాడట. త్వరలోనే ఈ సినిమా నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలపై త్వరలోనే క్లారిటీ ఇవ్వనున్నట్టు సమాచారం. మొత్తానికి బాహుబలి మేకర్స్‌తో రానా ఈ సారి ఎలాంటి కథ చేయబోతున్నాడన్నది ఆసక్తికరంగా మారింది. కెరీర్ తొలినాళ్ల నుంచే ఆసక్తికర ప్రయోగాత్మక పాత్రలతో సినిమాలను ఎంపిక చేసుకుంటూ ముందుకెళ్తున్నాడు రానా. ఈ సారి సూపర్ న్యాచురల్ థ్రిల్లర్‌తో మరో ప్రయోగం చేసస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తున్నాడు.



## భాగమతి మళ్లీ రానుందా?

అందంతో, అభినయంతో అందరినీ అబ్బురపరిచే బ్యూటీ అనుష్క శెట్టి. అరుంధతి సినిమాతో స్టార్ హీరోయిన్‌గా టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక స్థానం లిఖించుకున్న ఈమె దేవసేన, రుద్రమదేవి, భాగమతి వంటి పాత్రలతో ప్రేక్షకులను కట్టిపడేసింది. ఇందులో భాగమతి సినిమా 2016లో వచ్చింది. ఈ మూవీకి సీక్వెల్ రాబోతుందని కొన్నేళ్లుగా రూమర్లు వినిపిస్తూనే ఉన్నాయి తప్ప ఏదీ కార్యరూపం దాల్చలేదు. ఇన్నాళ్లకు భాగమతి సీక్వెల్‌పై దర్శకుడు అశోక్ స్పందించాడు. జాతీయ మీడియాతో మాట్లాడుతూ.. భాగమతి సీక్వెల్‌లో అనుష్క మరింత పవర్‌ఫుల్ రోల్‌లో కనిపించనుందని చెప్పాడు. ఇప్పటికే ప్రీప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయన్నాడు. 2025లో సీక్వెల్ సెట్స్‌పైకి వెళ్తుందన్నాడు. యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో సినిమా నిర్మిస్తుందని తెలిపాడు. ఈ విషయం తెలిసి స్వీటీ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు.గతేడాది మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి మూవీతో అలరించిన అనుష్క ప్రస్తుతం ఘాటి సినిమా చేస్తోంది. క్రిష్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీని యువీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లు నిర్మిస్తున్నాయి. అలాగే మలయాళంలో తొలిసారిగా కథనార్– ద వైల్డ్ సోర్సరర్ అనే చిత్రంలో నటిస్తోంది.

## ఆర్ఆర్ఆర్ హీరోయిన్ మూవీ..



బాలీవుడ్ భామ అలియా భట్ నటించిన తాజా చిత్రం జిగ్రా. ఈ సినిమా తెలుగులో కూడా రిలీజ్ అవుతోంది. ఈనెల 27న విడుదల కావాల్సిన జిగ్రా.. దేవర ఎంట్రీతో బాక్సాఫీస్ నుంచి తప్పుకుంది. ఈ చిత్రంలో వేదాంగ్ రైనా కీలక పాత్ర పోషిస్తున్నాడు. వాసన్ బాలా దర్శకత్వం వహిస్తున్నారు. ధర్మ ప్రొడక్షన్స్, ఎటర్నల్ సన్?షైన్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై కరణ్ జోహార్, అపూర్వ మెహతా, షహీన్ భట్, సౌమెన్ మిశ్రాతో పాటు ఆలియా భట్ కూడా నిర్మాత వ్యవహరిస్తున్నారు.తాజాగా ఈ మూవీ తెలుగు ట్రైలర్ విడుదల చేశారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ చేతుల మీదుగా ట్రైలర్ విడుదల చేశారు. జిగ్రా తెలుగు వర్షన్ థియేట్రికల్ హక్కులను ఏషియన్ సురేశ్ ఎంటర్‌టైన్?మెంట్ సంస్థ సొంతం చేసుకుంది. అక్టోబర్ 11న దసరా సందర్భంగా ఈ సినిమా విడుదల కానుంది. కాగా.. సినిమాలో భారీ యాక్షన్‌తో కూడిన స్టంట్స్ కూడా ఆలియా భట్ చేశారు. తన తమ్ముడిని రక్షించుకునేందుకు ఆమె చేసిన సాహసం ఎలాంటిదో ఈ చిత్రంలో దర్శకుడు చూపించారు. ఇప్పటికే విడుదలైన హిందీ ట్రైలర్‌పై చాలామంది బాలీవుడ్ ప్రముఖులు ప్రశంసలు కురిపించారు.

## రాంచరణ్ అభిమానులకు ఐఫా టీం గుడ్‌న్యూస్..

ఆర్ఆర్ఆర్ సినిమాతో గ్లోబల్‌వైడ్‌గా అభిమానులను సంపాదించుకున్నాడు టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ (%=ఖఎ జస్త్రఘుతీఖఅ%). ఈ స్టార్ హీరో ప్రస్తుతం గేమ్ ఛేంజర్, ఆర్‌సీ 16 సినిమాల్లో నటిస్తోండగా.. గేమ్ ఛేంజర్ డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా మెగా అభిమానులకు అదిరిపోయే గుడ్‌న్యూస్ ఒకటి బయటకు వచ్చింది.ప్రతిష్టాత్మక మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో రాంచరణ్ మైనపు విగ్రహం (%ఔఖఇ- క్షబవ%) సందడి చేయనుంది. యూఏఈ రాజధాని అబుదాబిలో అంగరంగా వైభవంగా జరుగుతున్న ఐఫా (%XXఖీఖా%-2024) అవార్డుల వేడుకల్లో ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. రాంచరణ్ పెట్ రైమ్ మైనపు విగ్రహం కూడా మ్యూజియంలో సందడి చేయనుండటం విశేషం. దీనికి సంబంధించిన ప్రోమో విడుదల చేసిన ఐఫా టీం.. ఇంతకీ లాంచ్ డేట్ ఎప్పుడనేది మాత్రం క్లారిటీ ఇవ్వలేదు. మొత్తానికి రాంచరణ్‌తోపాటు పెట్ రైమ్ మైనపు విగ్రహం కూడా రెడీ అవుతుండటం అభిమానులకు గుడ్‌న్యూస్ అనే చెప్పాలి. శంకర్ డైరెక్షన్‌లో రాబోతున్న గేమ్ ఛేంజర్‌లో కియారా అద్వానీ, అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. బుచ్చి బాబు సాన డైరెక్షన్‌లో రాబోతున్న ఆర్‌సీ 16 స్పోర్ట్స్‌డ్రామా బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతోంది. బాలీవుడ్ భామ జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

